జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 65 | హైదరాబాద్, డిసెంబరు 26 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



## అధికారులపై చర్యలు తీసుకోవాలి: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: నగరంలోని కేపీహెచ్‌బీకాలనీ 4వ ఫేజులో జరిగిన ఘటనకు కారకులైన హౌసింగ్ బోర్డు అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. 4వ ఫేజులో సెల్లార్ నీటి గుంటలో పడి మృతిచెందిన ఒక్కొక్కరికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన ప్రకటించారు. తమ పార్టీ నాయకులు ఈ సహాయాన్ని అందిస్తారని రేవంత్ హామీ ఇచ్చారు. తల్లిదండ్రులకు కూడా సరైన సమాచారం ఇవ్వకుండా బాలిక మృతదేహాలకు పోలీసులు దహన సంస్కారాలు చేసారని ఆయన ఆరోపించారు. ఈ దుర్ఘటన జరిగిన తరువాత ఏ మంత్రి కూడా బాధిత కుటుంబాలను పరామర్శిచట లేదన్నారు. హైదరాబాదులో నగరంలో ఎంత మంది చనిపోయినా కేటిఆర్‌కు చీమకుట్టినట్లు లేదన్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా హౌసింగ్ బోఅర్డు అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. విధులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హౌసింగ్ బోర్డు అధికారులుపై వెంటనే పోలీసులు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం.. చిన్నారుల పాలిట శాపంగా మారింది. కేపీహెచ్‌బీలో (మిగతా 2లో..)

అటల్‌జీ జయంతి రోజున ...

# బీజేపీ నిధుల సేకరణ

### తొలి విరాళం ప్రకటించిన ప్రధాని మోడీ

ఢిల్లీ: వచ్చే ఏడాది దేశంలోని 5 రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల పోరులో తమ కార్యకర్తలను ప్రోత్సహించేందుకు బీజేపీ నిరంతరం అనేక దూకుడు ప్రచారాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ సభ్యులు, ఇతరుల నుండి విరాళాలు సేకరించే లక్ష్యంతో నిధుల సేకరణ ప్రచారాన్ని ప్రారంభించింది. ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు పార్టీల నేతలు ప్రచారం కింద విరాళాలు అందించారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రధాని మోడీ విజ్ఞప్తి చేశారు. బీజేపీకి విరాళాలు అందిస్తామంటూ ప్రధాని మోడీ తొలుత ప్రచారం ప్రారంభించారు. ఇందుకోసం ఆయన 'భారతరత్న' అటల్ బిహారీ వాజ్‌పేయి 97వ జయంతి




సందర్భాన్ని ఎంచుకున్నారు. శనివారం మధ్యాహ్నం చేసిన ట్వీట్‌లో, భారతీయ జనతా పార్టీ పార్టీ నిధికి తాను రూ. 1,000 విరాళంగా ఇచ్చినట్లు ప్రధాని మోడీ తెలిపారు. దేశాన్ని ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంచాలనే మా ఆదర్శం, జీవితాంతం నిస్వార్థంగా మా కేడర్‌కు సేవ చేసే సంస్కృతి మీ చిన్న విరాళం ద్వారా మరింత బలపడుతుందని మోడీ అన్నారు. బీజేపీని బలోపేతం చేసేందుకు సహకరించండి. భారతదేశాన్ని బలోపేతం చేయడానికి సహాయం చేయండి. అంటూ ప్రధాని మోడీ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రి మండలిలోని పలువురు సభ్యులు కూడా బీజేపీకి విరాళాలు ఇచ్చారు. (మిగతా 2లో..)



## సాగు చట్టాలు మళ్లీ తీసుకొస్తాం..

### కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ : కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సాగు చట్టాలు మళ్లీ తీసుకొస్తామని చెప్పారు. స్వల్ప మార్పులతో చట్టాలు తిరిగి తీసుకొస్తామని తెలిపారు. రైతుల కోసం ప్రధాని ఎంతో చేశారని వివరించారు. 70 ఏళ్లలో ఎవరు చేయని పనిని మోడీ చేశారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతుల ఆందోళనతో ప్రభుత్వం గత నెలలో మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకుంది. అయితే ఈ చట్టలను ప్రవేశపెట్టవచ్చని కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ శుక్రవారం మహారాష్ట్రలో జరిగిన ఒక కార్యక్రమంలో చెప్పారు. "మేము వ్యవసాయ సవరణ చట్టాలను తీసుకువచ్చాము. అయితే కొంతమందికి ఈ చట్టాలు నచ్చలేదు. స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల తరువాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇది పెద్ద సంస్కరణ" అని వ్యవసాయ మంత్రి అన్నారు. "కానీ ప్రభుత్వం నిరాశ చెందలేదు. మేము ఒక అడుగు వెనక్కి తీసుకున్నాం. రైతులు భారతదేశానికి వెన్నెముక కాబట్టి మేము మళ్లీ ముందుకు సాగుతాం." అని చెప్పారు.

## విజయవంతమైన నాసా ప్రయోగం..

### నింగిలోకి దూసుకెళ్లిన వెబ్ టెలిస్కోప్..

అమెరికా : అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో అద్భుతమైన ఘట్టాన్ని ఆవిష్కరించింది. నాసా సైంటిస్టులు జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోవ్‌ను అంతరిక్షంలోకి విజయవంతంగా పంపారు. మిషన్ లా పనిచేసే జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్‌ను గయానా స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేశారు. దీని ద్వారా ఈ విశ్వంలోని రహస్యాలను ఛేదించాలన్నది సైంటిస్టుల ప్రయత్నం. ఓ రకంగా ఇది గత కాల ప్రయాణాన్ని సుసాధ్యం చేసే టైం



మెషీన్‌లాంటిది. అపోలో అంతరిక్ష ప్రయోగ రూపకల్పనలో పాలు పంచుకున్న జేమ్స్ ఇ.వెబ్ పేరునే దీనికి పెట్టారు. హబుల్ టెలిస్కోప్ వారసత్వాన్ని కొనసాగించటానికి (మిగతా 2లో..)

## ఖబడ్దార్ కేసీఆర్.. నీ పాలనకు కాలం చెల్లింది: ఈటల



అక్కన్నపేట: గౌరవెల్లి ప్రాజెక్టుతో ఎందరో ప్రజలకు ప్రయోజనం చేకూర్చేందుకు తమ భూములు త్యాగం చేసిన గుడాటిపల్లి రైతులపై దౌర్జన్యంగా పోలీసులతో లాఠీచార్జి చేయించడం దుర్మార్గమైన చర్యని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. శనివారం గౌరవెల్లి భూనిర్వాసితులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూనిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం విషయంలో కాలాయాపన చేయడంతో బాధిత రైతులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. (మిగతా 2లో..)

## న్యూ ఇయర్ వేడుకలపై తెలంగాణ సర్కార్ ఆంక్షలు..

హైదరాబాద్: అన్ని దేశాలతో పాటు భారతలోనూ కొత్త వేరియంట్ ఒమిక్రాన్ విజృంభణ కొనసాగుతోంది. చాపకింద నీరులా విస్తరిస్తున్న ఈ వైరియెంట్ కొత్తగా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇక క్రిస్మస్, న్యూఇయర్ వేడుకలల నేపథ్యంలో మరింతగా విజృంభించే ప్రమాదం ఉన్నందున పలు రాష్ట్రాలు కఠిన ఆంక్షలు విధిస్తున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణలో న్యూ ఇయర్ వేడుకలపై హైకోర్టు కీలక ఆదేశాలు



CREDITS:PTI/ FACEBOOK-KCR

ఇచ్చింది. గురువారం కరోనా పరిస్థితులపై హైకోర్టులో విచారణ జరగ్గా.. రాష్ట్రంలో ఒమిక్రాన్ వ్యాప్తి పెరుగుతోందని.. అందుకే క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు విధించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. రెండు, మూడు రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వాలని సూచించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇవాళ్టి నుండి జనవరి 2 వరకు ఆంక్షలు వర్తిస్తాయని పేర్కొంది. న్యూ ఇయర్ వేడుకల్లో కొవిడ్ నిబంధనలు పాటించాలని సూచించింది. వేడుకల్లో సోషల్ డిస్టెన్స్, మాస్కులు ధరించాలని ఆదేశాల్లో పేర్కొంది. డిసెంబర్ 31 నుండి జనవరి 2 వరకు ర్యాలీలు, బహిరంగ సభలపై నిషేధం విధించింది. కొత్త వేరియంట్ ఒమిక్రాన్ నేపథ్యంలో అప్రమత్తంగా (మిగతా 2లో..)

## రైతు ఆందోళన నుంచి కొత్త పార్టీ..

న్యూఢిల్లీ: సాగు చట్టాలపై నిర్విరామ కొనసాగిన ఆందోళన నుంచి రాజకీయ పార్టీ పుట్టుకొచ్చింది. ఆందోళన సమయంలో రాజకీయ పార్టీ ఊసెత్తని రైతు సంఘాల నేతలు.. సాగు చట్టాల్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్న అనంతరం రాజకీయ పార్టీ ప్రకటన చేయడం గమనార్హం. అంతే కాదు, రాబోయే పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీలో పోటీలో ఉంటుందని ఈ పార్టీ నేతలు ప్రకటిస్తున్నారు. 22 రైతు సంఘాలతో కలిసి ఏర్పాటు చేసిన ఈ పార్టీ పంజాబ్‌లోని 117 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నారట. పార్టీ ప్రకటన గురించి శనివారం చండీగఢ్‌లో రైతు సంఘం సీనియర్ నేత బల్బిర్ సింగ్ రాజేవాల్ మాట్లాడుతూ "400 భిన్న ఆలోచనా విధానాలున్న సంఘాలు అన్నీ కలిసి 'సంయుక్త సమాజ్ మోర్చా' అనే పార్టీని ఏర్పాటు చేశాయి. రైతుల సమస్యలే ప్రధానంగా ఈ పార్టీ ఏర్పడింది. ఎన్నికలను బహిష్కరించాలనే పిలుపు (మిగతా 2లో..)




PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

## విజయవంతమైన నాసా ప్రయోగం..

(మొదటి పేజీ తరువాయి)

రంగంలోకి దిగుతున్న దీనికి షార్ట్ ఫామ్‌లో 'వెబ్' అని పిలుచుకుంటున్నారు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా, యూరోపియన్ స్పేస్ అకాడమీ, కెనడియన్ స్పేస్ ఏజెన్సీలు సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. క్రిస్మస్ సందర్భంగా ఖగోళ శాస్త్రవేత్తలు, స్కైవాచర్లకు నాసా ప్రత్యేక కానుకను ఇచ్చింది. దీనిని డిసెంబర్ 25 ఉదయం 07:20 (భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5.50) లాంచ్ చేశారు.

## న్యూ ఇయర్ వేడుకలపై తెలంగాణ సర్కార్ ఆంక్షలు..

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని ప్రభుత్వం సూచించింది. పబ్లిక్ ఈవెంట్స్ లో భౌతిక దూరం తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రతి ఒక్కరు మాస్క్ పెట్టుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మరోవైపు, ఢిల్లీ ప్రజలు కనీసం ఒక్క డోసైనా వ్యాక్సిన్ వేసుకొని ఉండాలి. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా సామూహిక వేడుకలపై నిషేధం విధించారు. రెస్టారెంట్స్, బార్స్‌లో 50 శాతం సామర్థ్యంతోనే నడవాలని ఆదేశించింది. పెళ్లిళ్లకు 200 మందికి మించి హాజరుకాకూడదని పేర్కొంది. అటు, మహారాష్ట్రలో నైట్ కర్ఫ్యూ విధించారు. రాత్రి 9 నుంచి ఉదయం 6 వరకు కర్ఫ్యూ అమల్లో ఉంటుంది. రాత్రి పూట ఐదు మంది కంటే ఎక్కువగా గుమిగూడకూడదని పేర్కొంది. డిసెంబరు 31 అర్ధరాత్రి వరకు ముంబైలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కాగా, గుజరాత్‌లోని అహ్మదాబాద్, వడోదరా, సూరత్, రాజ్‌కోట్, భావనగర్, జామ్‌నగర్, గాంధీనగర్, జునాగఢ్‌లో రాత్రి 11 నుంచి ఉదయం 5 వరకు నైట్ కర్ఫ్యూ విధించారు. మొన్నటి వరకు రాత్రి 1 నుంచి ఉదయం 5 వరకు ఉండగా.. తాజాగా ఈ సమయాన్ని పొడిగించారు.

## ప్రజలు సుఖ:సంతోషాలతో ఉండాలి: స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత



తణుకు (పైడిపర్రు) ,ప్రజాపాలన ప్రతినిధి: శనివారం క్రిస్టమస్ సందర్భంగా తణుకు పైడిపర్రు లోని స్థానిక బెతేల్ రిఫార్మ్డ్ చర్చిలో బ్రదర్ పాస్టర్ జాషువా జుడే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్ధన లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ, క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. మీరందరూ ఆశీర్వదించారూ కాబట్టే జగనన్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం తపించే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, రాబోయే కాలంలో కూడా మనకు జగనన్న ముఖ్యమంత్రి కావాలని ప్రతి ఒక్కరూ కోరుకోవాలని పిలుపునిచ్చారు.

## జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నందిగం సుధీర్ బాబు



గుంటూరు. ప్రజాపాలన :జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గుంటూరు జిల్లా నరసరావుపేట కు చెందిన నందిగం సుధీర్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు రఘు బాబు నేడిక్కడ ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ జర్నలిస్టు అయిన సుధీర్ బాబు ఉ వివిధ పత్రికలలో , ఆయా హెూదాలలో విజయవంతంగా పనిచేసి గుర్తింపు పొందారు . గుంటూరు జిల్లాలో కూడా క్రియాశీలకంగా పని చేసి పాత్రికేయులకు అన్ని విధాలా సేవలందించారు.

## సామాజిక తనిఖీ బృందాల ఆడిట్ కు సహకారించాలి



లింగాల,ప్రజాపాలన ప్రతినిధి : మండలంలో డీ ఆర్ డి ఎ ద్వారా మంజూరు చేయబడిన హార్టికల్చర్ పంటలను సామాజిక తనిఖీ బృందాలు ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ డిఆర్డిఏ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 2017 -18 2018- 19, 2019- 20, 2020- 21 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి రైతులకు మంజూరు చేసిన కూలీ డబ్బులు, ఎరువుల బిల్లులను ఉపాధిహామీ అనుసంధానంతో మంజూరు చేసిన నిధుల వివరాలను మరియు రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తారని రికార్డులను అందుబాటులో ఉంచాలని కమ్యూనిటీ కోఆర్డినేటర్ ను కోరారు. సామాజిక తనిఖీ బృందాలకు హార్టికల్చర్ పొందిన రైతులు మరియు గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు సహకరించి సంబంధిత వర్క్ ఐ డీ పనులకు వివరాలను సోషల్ ఆడిట్ బృందాలకు సమాచారాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ నాగార్జున ఆంజనేయులు వనజాక్షి గ్రామ సమాఖ్య అసిస్టెంట్ గంగాదేవి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమగ్రమైన సీనియారిటీ జాబితా రూపొందించాలి: టిఎస్ యుటిఎఫ్ బోనకల్ కమిటీ డిమాండ్



బోనకల్ డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి: ప్రస్తుతం నూతన జిల్లాలకు కెటాయించిన ఉపాధ్యాయులకు తాత్కాలికంగా పాఠశాలలు కెటాయించాలనీ ,పాత జిల్లాలకే కేటాయించబడిన ఉపాధ్యాయుల్లో పదేళ్ళకు పైగా అదే స్థానాల్లో కొనసాగుతున్న వారున్నారని,ఇప్పుడు కొత్త జిల్లాలకు కెటాయించిన వారిలో పలువురు సుదీర్ఘ కాలం మారుమూల ప్రాంతాల్లో పని చేసిన వారున్నారు. వీరందరికీ న్యాయం జరగాలంటే స్టేషన్ సీనియారిటీ, సర్వీసు సీనియారిటీకి పాయింట్లు కెటాయించి బదిలీలు చేయాలనీ,విద్యాశాఖ సమగ్రమైన బదిలీ నిబంధనలు రూపొందించిన అనంతరమే సాధారణ బదిలీలు, పదోన్నతులు ఏక కాలంలో నిర్వహించాలనీ, ఉపాధ్యాయ సంఘాలు చేసిన సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలనీ, ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలి. క్లియర్ వేకెన్సీలతో పాటు , ఇతర జిల్లాలకు కేటాయించిన ఉపాధ్యాయుల ఖాళీలను కూడా కౌన్సిలింగ్ లో చూపెట్టి, సమగ్రమైన సీనియారిటీ జాబితా విడుదల చేసి, అప్పీల్స్ తీసుకుని ఫైనల్ జాబితా విడుదల చేసి కౌన్సిలింగ్ నిర్వహించాలని, 2018 కౌన్సిలింగ్ లో ఉన్న బదిలీల నిబంధనలు అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండలం కమిటీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం సంఘాల సూచనలు పరిగణించకుండా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని, ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి వల్లంకొండ రాంబాబు, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బి.ప్రీతం, టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, ఉపాధ్యక్షులు కంభం. రమేష్, ఉపాధ్యక్షురాలు పి.సుశీల కోశాధికారి పి.పుల్లారావు, ఎంసి ఆర్ చంద్ర ప్రసాద్, శ్రీనివాసరావు, గోపాల్ రావు, పీ. నరసింహారావు, కె. నాగలక్ష్మి, కే అనిల్ కుమార్, కె. సౌభాగ్య లక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఘనంగా అటల్ బిహారి వాజ్పేయి 97 వ జయంతి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 25ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో ఎంపీ పటేల్ గూడా లో స్వర్గీయ భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి వారి జీవితం మొత్తం ఈ దేశానికి ధర్మానికి అంకితం చేసి ఇ ఉన్నతమైన నైతిక విలువలు పాటించిన గొప్ప మహనీయుడు అటల్ బిహారీ వాజ్పేయి రాజకీయ జీవితం కోసం ఎప్పుడు కూడా తన స్థాయిని తగ్గించుకో లేదు తాను అధికారపక్షం లో ఉన్న ప్రతిపక్షంలో ఉన్నా ఒకే రకమైన జీవనశైలిని వారు పాటించేవారు రాజకీయ రంగంలో ఒకరికంటే ఒకరు శత్రువుల చూసే ఈ రంగంలో వాజ్పేయి ని ప్రతి ఒక్కరూ గౌరవించేవారు అతనొక అజాతశత్రువు అని అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఇమున్సిపల్ ఫ్లోర్ లీడర్ పొట్టి శ్రీరాములు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాలలో వాజ్పేయి జన్మదిన సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు దీంతోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ ఉడతల అశోక్ గౌడ్ గీత సెల్ కన్వీనర్ పండ లక్ష్మీపతి గౌడ్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ వీర స్వామి గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు నారాయణ యాదవ్ డొంక ని ఈశ్వర్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండిగా తిరుమలేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శులు గజ్జల నరసింహారెడ్డి శివ కుమార్ ఓబీసీ కార్యదర్శి దండు ప్రభాకర్ యువ మోర్చా జిల్లా నాయకులు సోమరాజు ఆదిమూలం నందన్ చారి ఆదిమూలం శ్రీనివాస్ చారి కుంటి మల్లి కృష్ణ పొట్టి వెంకటేష్ వినయ్ యవ మోర్చా మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రావుల మహేష్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు రామగళ్ళ నరసింహ పండల చంద్ర రాయుడు గోదాసో కేశవులు దేవరపల్లి రమేష్ లోతుకుంట ప్రవీణ్ లింగాల వసంత నోముల రాజు తేపర్లో రాజు యువ మోర్చా నాయకులు ముద్దం భరత్ గుమ్మడి శంకర్ రథసారథి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

దారుణం చోటుచేసుకుంది. అభం శుభం తెలియని ముగ్గురు చిన్నారులు సంగీత (12), సోఫియా(10), కూతురు రమ్య (7)ఆడుకుంటూ వెళ్లి సెల్లార్ నీటిగుంతలో పడి మృత్యువాత పడిన సంగతి తెలిసిందే హౌసింగ్‌బోర్డు స్థలంలో పదేళ్ల క్రితం బహుళ అంతస్తు నిర్మాణాల కోసం సెల్లార్ గుంత తవ్వి నిర్లక్ష్యంగా వదిలేయడంతోనే ఈ దారుణం చోటుచేసుకుంది.

## ఖబడ్దార్ కేసీఆర్.. నీ పాలనకు కాలం చెల్లింది: ఈటల

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఊరును వదిలిపెట్టి వెళ్లాలంటే ఎంత బాధ ఉంటుందో ఇక్కడ నివసించి ఉంటే తెలిసేదన్నారు. ఓవైపు ఇక్కడి ప్రజలు ఆవేదన చెందుతుంటే వారికి ఇవ్వాల్సిన పరిహారం ఇవ్వకుండా లాఠీదెబ్బలతో గెంటేస్తామంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఖబడ్దార్ కేసీఆర్.. నీ పాలనకు ఇక కాలం చెల్లిందంటూ ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే డిసెంబర్ లోపు నీపాలన అంతం కావడం ఖాయమన్నారు. భూనిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం కోసం ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే అక్రమంగా కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని ఈటల రాజేందర్ ప్రశ్నించారు.

## బీజేపీ నిధుల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో అమిత్ షా, నితిన్ గడ్కరీ, స్మృతి ఇరానీ,పీయూష్ గోయల్, పెమా ఖండూ, కిరణ్ ఖేర్, రమణ్ సింగ్‌లు బీజేపీకి విరాళాలు అందించిన వారిలో ఉన్నారు. వీటితో పాటు, ఐటీసీ, కళ్యాణ్ జ్యువెలర్స్, రేర్ ఎంటర్‌ప్రైజెస్, అంబుజా సిమెంట్, లోధా డెవలపర్స్ మరియు మోతీలాల్ ఓస్వాల్ వంటి ప్రముఖ పరిశ్రమలు బీజేపీకి విరాళాలు అందించాయి. న్యూ డెమోక్రటిక్ ఎలక్టోరల్ ట్రస్ట్, ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్, జలకల్యాణ్ ఎలక్టోరల్ ట్రస్ట్, ట్రయంఫ్ ఎలక్టోరల్ కూడా బీజేపీ ఫండ్‌కి విరాళాలు అందించాయి.కాగా, ఇతర పార్టీ నేతలు కూడా బీజేపీకి తమ వంతు విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2019-20లో బీజేపీ రూ.785 కోట్ల విరాళాలు అందుకోగా, వరుసగా 7వ ఏడాది విరాళాల విషయంలో బీజేపీ అగ్రస్థానంలో ఉంది. 2019-20లో అత్యధికంగా రూ.785 కోట్ల విరాళాన్ని అందుకున్నారు. ఈ సమయంలో కాంగ్రెస్‌కు రూ.139 కోట్ల విరాళాలు వచ్చాయి. ఈ విధంగా కాంగ్రెస్ కంటే బీజేపీకి ఐదు రెట్లు ఎక్కువ విరాళాలు వచ్చాయి. ఫిబ్రవరిలో ఎన్నికల కమిషన్‌కు బిజెపి సమర్పించిన తాజా నివేదిక ప్రకారం మరియు జూన్ 2021లో ఎన్నికల సంఘం బహిరంగపరచిన నివేదిక ప్రకారం, పార్టీకి రూ.785 కోట్ల విరాళాలు అందాయి. సమాచారం ప్రకారం, ఎలక్టోరల్ ట్రస్ట్, పరిశ్రమలు, పార్టీ స్వంత నాయకులు బిజెపికి అత్యధికంగా విరాళాలు అందించారు. ఈ ప్రచారం డిసెంబర్ 25 నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 11 వరకు కొనసాగుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. ఆ రోజు పార్టీ సిద్ధాంతకర్త దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి. ప్రజల సహకారంతో వచ్చిన ఈ నిధులను పార్టీ నిర్వహణకు వినియోగిస్తామని పార్టీ అధ్యక్షుడు తెలిపారు.

## రైతు ఆందోళన నుంచి కొత్త పార్టీ..

(మొదటి పేజీ తరువాయి)

మా నుంచి ఎప్పుడూ లేదు. అలాగే రాబోయే ఎన్నికల్లో పోటీ గురించి ఇంకా పూర్తి అవగాహనకు రాలేదు. కానీ వచ్చే పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం తప్పకుండా పోటీ చేస్తాం" అని అన్నారు.సాగు చట్టాలకు వ్యతిరేకంగా కొనసాగిన ఆందోళనలో 32 రైతు సంఘాలు కలిసి సంయుక్త కిసాన్ మోర్చగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేశాయి. ఏడాదికిపైగా కొనసాగిన నిర్విరామ ఆందోళన కారణంగా మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గి నవంబర్ 29న సాగు చట్టాల్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అనంతరం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలి రోజునే ఉభయ సభల్లోనూ సాగు చట్టాల ఉపసంహరణ బిల్లును ఆమోదింపజేశారు. అయితే కనీస మద్దతు ధర గురించిన రైతుల డిమాండ్‌పై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు. దీనిపై కూడా ఆందోళన కొనసాగుతుందని రైతు సంఘాలు పలుమార్లు ప్రకటించాయి.

## తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ గొల్ల నరేష్



వెల్గటూర్, డిసెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ గా భాద్యతలు తీసుకున్న వెల్గటూర్ మండలం గుల్లకోట గ్రామ వాస్తవ్యులు గొల్ల నరేష్ శనివారం రోజు తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్ తో కలిసి శనివారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవం మరియు స్టడీ సర్కిల్ లో నాణ్యమైన వసతులు, కోచింగ్ గురించి సమీక్షించి పలు సూచనలు మంత్రి చేశారు. అనంతరం డైరెక్టర్ నరేష్ మంత్రిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా జేసిపిజియం చర్చి లో క్రిస్మస్ వేడుకలు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 25ప్రజాపాలన ప్రతినిధి, :ఇబ్రహీంపట్నం, )క్రైస్తవ సోదరులు పవిత్రంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు ఇబ్రహీంపట్నంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ చర్చిలలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ముందుగా కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. వివిధ చర్చిలలో క్రైస్తవ సోదరులకు ప్రభుత్వ కానుక దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక ఇబ్రహీంపట్నం జెసిపిజియం చర్చిలో రవి పాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో క్రిస్టియన్ ధర్మ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ చెరుకూరి రాజు పాల్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ చర్చిల పాస్టర్లు, మత బోధకులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్



బోనకల్ డిసెంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామం తూర్పు తండాకు చెందిన భూక్య బోడక గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినారు. మృతదేహానికి రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ పెంటు సాహెబ్, రైతు కన్వీనర్ షేక్ జానీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ సైదా, నాగులు, సొసైటీ మాజీ డైరెక్టర్ భూక్యా లక్య, శ్రీను, బాలు, చిన్న బాలు,గబురు, యరగాని నాగ బూసి, యారగాని వెంకన్న, అజ్మీరా సాదు మరియు తాళ్లూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు



జన్నారం రూరల్ డిసెంబర్ 25 ప్రజాపాలన: భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు బిజెపి నాయకులు మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్ర పటానిక పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోలి చంద్, పట్టణ అధ్యక్షులు రాగుల సూర్యం, మండల ప్రధాన కార్యదర్శి వంగపల్లి సురేష్, మండల ఉపాధ్యక్షులు వెంకటెశ్ చారి,చింతలపల్లి బూత్ అధ్యక్షులు బుర్రగడ్డ జగన్, విద్యాసాగర్, గోపాల్,నారాయణ పాల్గొన్నారు.

## వాసవి కుటుంబ సురక్ష పథకం చెక్కు పంపిణీ



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 25, ప్రజాపాలన: మంచిర్యాల వాసవి కపుల్స్ క్లబ్ సభ్యులు మోటూరి శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబ సభ్యులు భార్య వసంత, కుమారులు మోటూరి సందీప్, సంపత్ లకు శనివారం వాసవి క్లబ్ గవర్నర్ కలికోట శ్రీనివాస్, ఇంటర్నేషనల్ అధికారులు కటకం హరీష్ , ముక్తా శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రవేశపెట్టిన వాసవి కుటుంబ సురక్ష పథకం ద్వారా మరణించిన వాసవి క్లబ్ సభ్యుల కుటుంబానికి ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ఉపయోగ పడు తుందని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కలికోట శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ , ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దొంతుల ముఖేష్ ,జిల్లా వి కే ఎస్ పి ఇంచార్జి అప్పాల శ్రీధర్, జోన్ చైర్మన్ నాగిశెట్టి జ్యోతి, అక్కినపల్లి రవీందర్, వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు కల్వ ప్రసాద్ ,వాసవి క్లబ్ అధ్యక్షులు కాచం సతీష్, కార్యదర్శి వంశీకృష్ణ, కోశాధికారి నలుమాసు ప్రవీణ్ , వనితా క్లబ్ కోశాధికారి పుల్లూరు అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 26, డిసెంబరు 2021

# జడ్జీలే జడ్జీలను నియమించడమేమిటి?

ప్రపంచంలో న్యాయమూర్తులను నియమించే విధానం ఎక్కడైనా రహస్యపూరితంగా అమలవుతుందా? ఒక్క మన దేశంలో మాత్రమే అలా జరుగుతోంది. న్యాయశాఖ మంత్రి ఆ నియామక విధానానికి మౌన ప్రేక్షకుడిగా ఉన్నారు. న్యాయ వ్యవస్థ స్వతంత్రతను నిర్వీర్యపరుస్తున్న విధానమది. కేంద్రమంత్రి మండలిలో సామాజిక వైవిధ్యానికి స్థానం కల్పించినప్పుడు దేశ న్యాయవ్యవస్థలోనూ దానికి ఎందుకు ప్రాతినిధ్యం కల్పించడం లేదు?కైరాలి టీవీ మేనేజింగ్ డైరెక్టర్ జాన్ బ్రిటాస్ రాజ్యసభలో సిపిఎం ప్రతినిధి. న్యాయమూర్తుల (వేతనాలు, సర్వీస్ నిబంధనల) సవరణ –బిల్లు 2021పై ఆయన సుదీర్ఘ ప్రసంగంలోని కొన్ని భాగాలివి. గత జూన్ 8న రాజ్యసభ సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేసిన బ్రిటాస్ తొలి ప్రసంగమిది.'హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల (వేతనాలు, సర్వీస్ నిబంధనల) సవరణ బిల్లు 2021 ప్రాసంగిక అంశం న్యాయవ్యవస్థ స్వతంత్రత. బిల్లు లక్ష్యాన్ని నేను ప్రశంసిస్తున్నాను. అయితే న్యాయమూర్తుల వేతనాలు, పింఛన్‌లపై నిర్ణయం మనదే (పార్లమెంటు) అయినప్పటికీ, న్యాయమూర్తుల నియామకంలో మనకు ఎటువంటి పాత్ర లేదు. ప్రపంచంలో ఎక్కడైనా ఇలా ఉందా? లేదు, ఎక్కడా లేదు. న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమించడం అనేది ఎక్కడా వినని, కనని విషయం. మరి మన న్యాయవ్యవస్థలోని ఈ తీవ్రలోపాన్ని న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజు అర్థం చేసుకున్నారా?విచిత్రంగా (ఈ పదాన్ని నేను నొక్కి పలుకుతున్నాను) న్యాయమంత్రికి ఈ విషయంపై ఒక కచ్చితమైన దృక్పథం లేదు. లోక్‌సభలో ఈ బిల్లుపై జరిగిన చర్చకు ఆయన సమాధానాన్ని సాకల్యంగా చదివాను.జాతీయ న్యాయమూర్తుల నియామకాల కమిషన్ నొకదాన్ని నియమించాలనే డిమాండ్ ఒకటి ఉంది. మన న్యాయమూర్తులుగా ఎవరు నియమితులు అవనున్నదీ, వారి యోగ్యత, సమర్థత, నైతిక నిష్ఠ ఏమిటి, ఎలాంటివో ప్రజలకు తెలియజేయాలి. ప్రపంచంలో న్యాయమూర్తులను నియమించే విధానం ఎక్కడైనా రహస్యపూరితంగా అమలవుతుందా? ఒక్క మనదేశంలో మాత్రమే అలా జరుగుతోంది. న్యాయశాఖ మంత్రి ఆ నియామక విధానానికి మౌన ప్రేక్షకుడిగా ఉన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను నిర్వీర్యపరుస్తున్న విధానమది. దేశ వ్యవహారాలన్నిటినీ ప్రభావితం చేసే అంశమది. ప్రస్తుతం అమలులో ఉన్న న్యాయ నియామకాల విధానం ద్వారా మనం ఒక ప్రాపక (ప్యాట్రనేజ్) లేదా ఇచ్చి పుచ్చుకునే వ్యవస్థను సృష్టిస్తున్నామా? మనం ఒక అల్పజన పాలన (ఆలిగార్కీ) వ్యవస్థను సృష్టిస్తున్నామా? ఇది చాలా ముఖ్యమైన అంశం. నిజానికి మనం ఒక అల్పజన పాలన వ్యవస్థను సృష్టిస్తున్నామని నేను భావిస్తున్నాను. ఈ వాస్తవాన్ని అంగీకరించవలసివచ్చినందుకు నేను చాలా విచారిస్తున్నాను. ఈ సభలో న్యాయమూర్తుల కుటుంబాల నుంచి వచ్చిన వారున్నారు. అలాగే న్యాయవాద వృత్తికి చెందిన ప్రముఖులు, విశిష్టులు ఉన్నారు. అయితే వారెవరూ న్యాయ నియామకాల అంశాన్ని ప్రస్తావించలేదు. అందులోని లొసుగుల గురించి మనలో అందరికంటే వారికే బాగా తెలుసు. న్యాయమూర్తుల కుటుంబాల నుంచి వచ్చిన న్యాయమూర్తులలో చెప్పుకోదగిన ప్రతిభ, అంతకంటే ముఖ్యంగా నైతికనిష్ఠ ఉన్నవారు ఉన్నారు. నేనీ విషయాన్ని అంగీకరిస్తున్నాను. అయితే ప్రజాస్వామ్యంలో ఏదీ బండ నియమం కాదు. ప్రతి దానికీ మినహాయింపులు ఉంటాయి. ఈ యథార్థాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక న్యాయమూర్తి వ్యక్తిగత వృత్తాంతాన్ని చదివి వినిపిస్తాను. ఒక హైకోర్టు వెబ్ సైట్‌లో నేను దానిని చదివాను. ఆ న్యాయమూర్తి పేరునూ, ఇతర వివరాలనూ ప్రస్తావించను. ఆయన తల్లివైపు ముత్తాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. మాతామహుడైన మరో తాత కొంత కాలం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. పెద్ద మేనమామ సుప్రీంకోర్టు జడ్జిగా పని చేశారు. మరో వేనమామ సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి. ఇది చాలా సుదీర్ఘ జాబితా.మనమందరమూ రాజవంశాల గురించి మాట్లాడుకుంటాం కదా. భారతీయ జనతాపార్టీ సభ్యులు కాంగ్రెస్ పార్టీలోని డైనాస్టీ గురించి ప్రస్తావించవలసివచ్చినప్పుడు చాలా కఠినంగా, పరుష పదజాలంలో మాట్లాడుతారు. అయితే ఆ డైనాస్టీకి చెందినవారు కనీసం విశాల ప్రజానీకం విశ్వాసాన్ని గెలుచుకున్నారు. న్యాయమూర్తుల కుటుంబాల విషయానికి వస్తే అవీ డైనాస్టీలే, సందేహం లేదు. అయితే వాటిపై మనం ఎందుకు మౌనం వహిస్తున్నాం? తమకు ఇబ్బంది కలిగిస్తారని భావిస్తున్న వారిని న్యాయమూర్తులుగా నియమించేందుకు ప్రభుత్వం సుముఖత చూపడం లేదు. ఆమోదయోగ్యుడు కానివారిని కొలీజియం సిఫారసు చేసినప్పుడు ప్రభుత్వం నెలలు, సంవత్సరాల తరబడి కూడా నిర్ణయం తీసుకోవడం లేదు. కొంతమంది న్యాయమూర్తులను అజ్ఞాత కారణాలతో బదిలీ చేస్తున్నారు. వాస్తవానికి ఇది వారిని శిక్షించడమే. కొంతమంది ప్రధాన న్యాయమూర్తులు లౌకికవాదానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఇది రాజ్యాంగవిరుద్ధం కాదా?కొందరు హైకోర్టు న్యాయమూర్తులు చేస్తున్న ప్రకటనలు వారు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమింపబడడానికి అర్హుల్ని చేస్తున్నాయి. 'జాతీయ న్యాయమూర్తుల నిమామకాల కమిషన్' ఏర్పాటు డిమాండ్‌పై న్యాయమంత్రి కిరణ్ రిజుజు వ్యాఖ్యానిస్తూ, 'ఇది చాలా సున్నితమైన అంశం'మని అన్నారు. అయితే ప్రతిపాదిత కమిషన్ ఏర్పాటుపై ప్రభుత్వ వైఖరి ఏమిటో ఆయన కచ్చితంగా తెలుపలేదు.కొలీజియం వ్యవస్థే పాలకులకు ఆమోదయోగ్యంగా ఉంది. తమకు అనుకూలంగా వ్యవహరించని పక్షంలో హైకోర్టు న్యాయమూర్తులకు పదోన్నతులు ఉండవు. అసలు న్యాయమూర్తులుగా నియమితమయ్యే ప్రసక్తే ఉండదు. ఈ సందర్భంగా కొన్ని గణాంకాలను వెల్లడించదలిచాను. న్యాయమూర్తులుగా నియమించాలంటూ వివిధ హైకోర్టు కొలీజియంలు పంపిన 75 ప్రతిపాదనలు, సుప్రీంకోర్టు కొలీజియం నివేదించిన 35 ప్రతిపాదనలు న్యాయమంత్రిత్వ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. మరో మూడు ప్రతిపాదనలు ప్రధానమంత్రి కార్యాలయంలో నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నాయి. న్యాయమూర్తుల నియామకాలు పారదర్శకంగా జరుగుతుంటే ఇన్ని ప్రతిపాదనలు ఎందుకు పెండింగ్‌లో ఉంటాయి? హైకోర్టులు అవసరమైన న్యాయమూర్తుల కంటే 41శాతం తక్కువ మందితో పని చేస్తున్నాయి. మన రాజ్యాంగ నిర్మాత, మొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్ అంబేద్కర్ ఇప్పుడు జీవించి ఉంటే న్యాయమూర్తుల నియామకాలు జరుగుతున్న తీరుతెన్నులు, న్యాయవ్యవస్థ స్వతంత్రత నిర్వీర్యం కావడం చూసి చాలా నొచ్చుకునే వారనడంలో సందేహం లేదు. భారతీయ సమాజంలో అపార వైవిధ్యముంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం ఒక నిర్దిష్టవర్గానికి మాత్రమే ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయాలు తీసుకునేందుకు వీలు కల్పిస్తోంది. ఒక కొత్త వర్గం సృష్టింపబడుతోంది.

# శ్రమ జీవుల ధిక్కార పతాక కీలవేన్మణి

కీలవేన్మణి దళిత బిడ్డల పోరాటం వృథా పోలేదు. ఆ పోరాట స్ఫూర్తిని అందుకుని రైతు కూలీలు, శ్రమజీవులందరూ మరింత సంఘటితమై తంజావూరు జిల్లా అంతటా ఉధృతంగా పోరాటాలు సాగించారు. పోరాటాలకు తలొగ్గిన భూస్వాములు కూలీ రేట్లు పెంచాల్సి వచ్చింది. దళిత చైతన్యం వెల్లివిరిసిన కారణంగా కుల వివక్ష కూడా క్రమక్రమంగా తోకముడిచింది. పోరాట ఫలంగా భూమిని దక్కించుకున్న రైతు కూలీలు చిన్నపాటి రైతులుగా ఎదిగారు. అమరవీరుల త్యాగాలతో ఎరుపెక్కిన ఎర్రజెండా మరింత సమున్నతంగా ఎగిరి..వారి జీవితాల్లో గౌరవప్రదమైన మార్పులు తీసుకురాగలిగింది. కుల రక్కసి సృష్టించిన అసమానతల వ్యవస్థపై మనదేశంలో తిరుగుబాట్లెన్నో జరిగాయి. స్వతంత్ర భారత తొలి దళిత ప్రతిఘటనగా నిలిచిన కీలవేన్మణి పోరాటం అందులో ఒక మహోజ్వల ఘట్టంగా భాసిల్లుతున్నది. మనువాద శక్తులు నేడు మరింతగా బలాన్ని సంతరించుకుని ... దేశ రాజ్యాంగాన్నే రద్దు చేసి మను వ్యవస్థ పున:ప్రతిష్టాపన చేసేందుకు ప్రయత్నిస్తున్న వేళ.. కీలవేన్మణి పోరాటాన్ని గుర్తుకు తెచ్చుకోవడం.. ఆ పోరాట స్ఫూర్తిని కొనసాగించడం నేడు మరింత అవసరం. 1961 జనాభా లెక్కల ప్రకారం...తమిళనాడులో అత్యధిక శాతం భూమి లేని నిరుపేదలు తంజావూరు జిల్లాలో ఉన్నారు. వ్యవసాయంపై ఆధారపడ్డ వారిలో.. ప్రతి పది మందిలో, తొమ్మిది మంది సొంత భూమి లేక ఇతరుల పొలాల్లో కూలి పనులు చేసి పొట్ట నింపుకునే వారే. దేవుడి పేరు మీద ఉన్న భూములు సైతం అగ్ర వర్ణాల కబ్జాలో ఉండి ఆదాయం వారికే దక్కేది. భూమి గల ఆసాములందరూ అగ్రవర్ణాల వారు కాగా.. రైతు కూలీలలో తొంభై శాతం వరకు నిమ్న వర్గాలకు చెందిన వారే. ఈ కుటుంబాలు పిల్లాజెల్లాతో భూస్వాముల పొలాల్లో వెట్టిచాకిరి చేస్తూ బతుకులు గడపాల్సి వచ్చేది. కుల వ్యవస్థ తాలూకు వివక్ష రూపాలన్నీ కీలవేణ్మని పరిసర ప్రాంతాల్లో అమలులో ఉండేవి. అస్పృశ్యత, వెట్టిచాకిరి, బావులలో నీటి వాడకంపై నిషేధం, కట్టుబాట్లను ధిక్కరిస్తే కొరడా శిక్షలు, దళిత స్త్రీలపై లైంగిక అత్యాచారాలు యథేచ్ఛగా సాగేవి. ఆలయాలకు.. విద్యాలయాలకూ దూరంగా దళిత బిడ్డలను నెట్టివేసిన మనువు పాలన నిరాటంకంగా సాగేది. మగవాళ్లు ఒంటి పైభాగంలో వస్త్రం వేసుకోవడం, వీధుల్లో చెప్పులేసుకుని నడవడం, దళిత స్త్రీలు వక్షస్థలాన్ని దాచుకోవడం అక్కడ నిషిద్ధం. చేసిన కూలీకి తగిన జీతం సైతం అడగ లేని బానిస బతుకులు అక్కడ కొనసాగాయి. రైతు కూలీలపై భూస్వాముల దౌర్జన్యాలు ఇష్టానుసారం కొనసాగేవి. భూస్వాములు ప్రత్యేకంగా గూండాలను ఏర్పాటు చేసుకుని నోరెత్తితే దాడులు చేసేవారు. ఈ నేపథ్యంలో జిల్లా లోని రైతు కూలీలు సంఘటితమై సిపిఎం నేతృత్వంలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు





చేసుకున్నారు. తంజావూరు జిల్లా లోని కీలవేన్మణి పరిసర ప్రాంతాల్లో సంఘం కార్యక్రమాలు ఉధృతంగా సాగాయి. సిపిఎం స్థానిక నాయకులు మణి అమ్మై, శ్రీనివాసరావు, ఇతరులూ రైతు కూలీలందరినీ చైతన్యపరిచి సంఘం జెండా కింద ఐక్యం చేసారు. రైతు కూలీల గుడిసెల మీద రెపరెపలాడిన ఎర్రజెండాలు భూస్వాములకు కంటగింపుగా పరిణమించాయి. ధనికస్వాములు ఏహ్యభావంతో.. పేద ప్రజలు ఆరాధనా భావంతోనూ తమిళ భాషలో సిపిఎం పార్టీని పెరయన్ కచ్చి (దళితుల పార్టీ)గా పిలిచేవారు. 1968 సంవత్సరంలో వ్యవసాయ కూలీ రేట్లు పెంచాలనే ఉద్యమం ఊపందుకున్నది. రాజగోపాలన్ నాయుడు అనే భూకామందు నాయకత్వంలో భూస్వాములందరూ ఏకమై కూలీల ఉద్యమానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నడం మొదలుపెట్టారు. వ్యవసాయ కార్మిక సంఘానికి పోటీగా వ్యవసాయదారుల సంఘాన్ని స్థాపించి.. పోరాడుతున్న రైతుకూలీలపై ఎదురుదాడి మొదలు పెట్టారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేంత వరకు భూస్వాముల పొలాలలో పనులు సాగవని తేల్చి చెప్పిన రైతు కూలీలు సమ్మెకు దిగారు. దాంతో రెచ్చిపోయిన భూస్వాములు స్థానిక కూలీలను పనుల నుండి తొలగించి.. వేరే ప్రాంతాల నుండి కూలీలను తీసుకువచ్చి వాళ్ళ చేత పనులు చేయించడం మొదలు పెట్టారు. సిపియం పార్టీ నాయకులు ఇతర ప్రాంతాల కూలీలకు నచ్చచెప్పడంతో.. వారు సైతం పోరాటానికి అండగా నిలిచి భూస్వాముల పొలం పనులను బహిష్కరించారు. డిసెంబర్ 25, 1968న భూస్వాముల గూండాలు.. గణపతి, ముత్తుస్వామి అనే కార్మిక సంఘ కార్యకర్తలను కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేసారు. రైతు కూలీలందరూ కర్రలు, బరిసెలు పట్టుకుని ఊరేగింపుగా బయల్దేరి.. భూస్వాముల ఇళ్లపై దాడి చేసి తమ వారిని విడిపించుకున్నారు. ఆ దాడిలో భూస్వాముల గూండా ఒకడు రైతు కూలీల చేతుల్లో చనిపోవడం జరిగింది. రైతు కూలీల ప్రతిఘటన భూస్వాముల ఉక్రోషాన్ని రెచ్చగొట్టింది. ఇక నహించకూడదని భావించిన భూస్వాములు..చుట్టుపక్కల గ్రామాలలో తమకు మద్దతు ఇచ్చే వాళ్లందర్నీ సమీకరించుకుని పోలీసుల అండతో అదే రోజు రాత్రి దళితవాడపై దండెత్తారు. భూస్వాముల పక్షం వహించిన పోలీసులు అకారణంగా రైతు కూలీపై కాల్పులు జరపగా ...కొందరు మరణించారు. మిగతా వారందరూ పోలీసుల దాడి నుండి తప్పించుకునే క్రమంలో రైతు కూలీ రామయ్యకు చెందిన గుడిసెలో తలదాచుకున్నారు. గోపాలకృష్ణన్ నాయుడు, ఇతర భూస్వాములూ గుడిసె దగ్గరకు చేరుకుని గుడిసె పై పెట్రోల్ పోసి నిప్పంటించమని గూండాలను ఆదేశించారు. పసి పిల్లలు, మహిళలు తలదాచుకున్న గుడిసెపై నిర్దాక్షిణ్యంగా పెట్రోలు చల్లి మంట అంటించారు. క్షణాల్లో రామయ్య గుడిసె అగ్నిగుండంగా మారింది. లోపల తల దాచుకున్న వారు ఆర్తనాదాలు చేస్తూ అగ్నికి ఆహుతయ్యారు. పసి పిల్లల్నైనా రక్షించుకుందామనే ఆశతో తగలబడుతున్న తల్లులు తమ పిల్లల్ని బయటకి విసిరేస్తే.. బయటనున్న భూస్వాములు వాళ్లని మళ్లీ గుడిసె మంటల్లోకి తోసారు. తెల్లారి తిరిగ్గా వచ్చిన పోలీసులు.. కాలి బూడిదైన గుడిసె పరిసరాలను పరిశీలిస్తే.. 44 మంది దళిత బిడ్డల కాలిన కళేబరాలు దర్శనమిచ్చాయి. అందులో 23 మంది పిల్లలు, 16 మంది మహిళలు, ఐదుగురు పురుషులూ ఉన్నారు. కీలవేన్మణి మారణకాండ వార్త దేశమంతా దావానలంలా వ్యాపించింది. దురదృష్టవశాత్తూ న్యాయ వ్యవస్థ సైతం దళితులకు న్యాయం అందించడంలో విఫలమైంది. నాగపట్టిణం జిల్లా కోర్టు గోపాలకృష్ణన్ నాయుడు తోసహా పది మందిని దోషులుగా నిర్ధారిస్తూ 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తే..మద్రాస్ హైకోర్టు సరైన సాక్ష్యాధారాలు లేవనే నెపంతో వారిపై శిక్షను రద్దుచేసింది. బాధితులు చెప్పిన దాని ప్రకారం గోపాలకృష్ణన్ నాయుడు ఇతరులూ తగలబడిన రామయ్య గుడిసె దగ్గరకు వచ్చారనే కథనం నమ్మశక్యంగా లేదని గౌరవ న్యాయమూర్తి తేల్చేసారు. డబ్బున్న ఆసాములు తమ ఇళ్లలోనే ఉండి తమ మనుషులకు ఆదేశాలు ఇస్తారు తప్ప స్వయంగా మారణకాండలో పాల్గొన్నారు అంటే నమ్మలేం..అనే కారణాలను సదరు న్యాయమూర్తి పేర్కొన్నారు. అన్నా దురై నాయకత్వంలోని డిఎంకె ప్రభుత్వం సైతం.. పలుకుబడి గల వర్గాలకు వ్యతిరేకంగా నిలబడే ధైర్యం చేయలేక బాధితులకు న్యాయం అందించడంలో ప్రేక్షక పాత్ర వహించింది. భూస్వామ్య శక్తులు అగ్నికి ఆహుతి చేసిన ఆ రామయ్య గుడిసె స్థానంలో ఉద్యమకారులు ఒక స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేశారు. 44 మంది అమరవీరుల పేర్లు ఒక ఎర్రటి గ్రానైట్ రాయిపై చెక్కబడినాయి. నాటి బెంగాల్ ఉప ముఖ్యమంత్రి జ్యోతిబసు ఆ స్మృతి చిహ్నానికి శంకుస్థాపన చేశారు. మాయంది భారతి అనే స్వాతంత్ర్య సమర యోధుడు కీలవేన్మణి మారణకాండ జరిగిన మరుసటి రోజు అక్కడికి చేరుకుని మృత వీరుల అవశేషాలను ఒక గాజు గిన్నెలో సేకరించాడు. సదరు గిన్నెను స్మృతి చిహ్నంలో నిక్షిప్తం చేశారు. నేడది తమిళనాట ప్రగతిశీల శక్తుల తీర్థాస్థలిగా నిలిచింది. కీలవేన్మణి బాధితులకు న్యాయం దక్కాలంటూ జరిగిన రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో మహిళా ఉద్యమ కార్యకర్తలు కీలక పాత్ర పోషించారు. మారణకాండ జరిగిన ఆరు సంవత్సరాల తర్వాత ఐద్వా తమిళనాడు రాష్ట్ర మొదటి మహాసభ ఆ చిన్న ఊర్లోనే జరుపుకున్నారు. ఐద్వా జాతీయ నాయకురాలు కామ్రేడ్ మైథిలి శివరామన్ పత్రికల్లో విస్తృతంగా వ్యాసాలు రాసి.. బాధితులకు బాసటగా రాష్ట్ర ప్రజలను సమీకరించారు. కీలవేన్మణి వీరగాథపై ఆమె రాసిన వ్యాసాల పరంపర.. 'హాంటెడ్ బై ఫైర్' పేరిట పుస్తకంగా తీసుకొచ్చారు. నాటి దళిత బిడ్డల ప్రతిఘటనపై ప్రముఖ తమిళ రచయిత్రి ఇందిరా పార్థసారథి రాసిన కురుదిప్పునల్ నవలకు సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది. 1983లో ఆ నవల ఆధారంగా కన్న్ శివంతల్ మన్న్ శివక్కం అనే తమిళ చిత్రం వచ్చింది. 2019 లో వచ్చిన ధనుష్ నటించిన అసురన్ (తెలుగులో నారప్ప) సినిమా సైతం కీలవేన్మణి మారణకాండను ఇతివృత్తంగా తీసుకుని వచ్చిందే. కీలవేన్మణి దళిత బిడ్డల పోరాటం వృథా పోలేదు. ఆ పోరాట స్ఫూర్తిని అందుకుని రైతు కూలీలు, శ్రమజీవులందరూ మరింత సంఘటితమై తంజావూరు జిల్లా అంతటా ఉధృతంగా పోరాటాలు సాగించారు. పోరాటాలకు తలొగ్గిన భూస్వాములు కూలీ రేట్లు పెంచాల్సి వచ్చింది. దళిత చైతన్యం వెల్లివిరిసిన కారణంగా కుల వివక్ష కూడా క్రమక్రమంగా తోక ముడిచింది. పోరాట ఫలంగా భూమిని దక్కించుకున్న రైతు కూలీలు చిన్నపాటి రైతులుగా ఎదిగారు. అమరవీరుల త్యాగాలతో ఎరుపెక్కిన ఎర్రజెండా మరింత సమున్నతంగా ఎగిరి..వారి జీవితాల్లో గౌరవప్రదమైన మార్పులు తీసుకు రాగలిగింది. అయితే మనువాద భూతం మాత్రం ఇంకా సజీవంగానే ఉన్నదన్నది సత్యం. కీలవేన్మణులను.. ఖైర్లాంజీలను.. కారంచేడులను... అనేకానేకం సృష్టించిన మనువాదం నేడు మరింత బలపడి.. దేశమంతటా స్వైరవిహారం చేస్తున్న వేళ.. శిరస్సు వంచని శంభూకుడి వారసత్వాన్ని తమ అసమాన త్యాగాలతో నిలబెట్టిన ఆ తమిళగడ్డ దళిత పులుల పోరాట పటిమ నేటి కాలపు సామాజిక న్యాయ పోరాటాలకు స్ఫూర్తిదాయకమై నిలిచిఉన్నది. భూస్వామ్య క్రౌర్యానికి కాలి బూడిదయిన ఆ రామయ్య గుడిసె రగిలించిన నిప్పు రవ్వ.. వర్గ దోపిడీనీ నిర్మూలించడానికి సాగుతున్న ఉద్యమాలకు దివిటీయై వెలుగొందుతున్నది.

# విద్యుత్ కొరివితో చెలగాటం

కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో వినాశకర విద్యుత్ సంస్కరణలకు రాష్ట్రం ప్రయోగశాలగా మారిపోయింది. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగింపు మొదులకొని శ్లాబుల మార్పులు, స్మార్ట్ ట్రాన్స్‌మిషన్ కేంద్రాలు, స్మార్ట్ మీటర్లు, ఇప్పుడు 'ఒకే మీటరు' షరతుతో ప్రజలపై భారాలు మోపే చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం తెగిస్తోంది. ప్రపంచ బ్యాంకు ఆంక్షలకు తలొగ్గి గతంలో చంద్రబాబు నాయుడి నేతృత్వంలోని టిడిపి ప్రభుత్వం ఇదే తరహా తప్పుడు చర్యలకు తెగబడినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మహోద్యమం సాగింది. ఆ విద్యుత్ మహోద్యమ ఫలితంగానే టిడిపి ప్రభుత్వం గద్దె దిగాల్సి వచ్చింది. ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం విద్యుత్ రంగాన చంద్రబాబు ప్రభుత్వ తరహాలో వినాశకర చర్యలకు పాల్పడటం విస్మయకరం. పైగా ప్రత్యేక హోదా, రైల్వే జోన్, పోలవరం నిర్మాణం విషయంలో పదేపదే ద్రోహం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయకుండా..అది చెప్పిన వినాశకర విధానాలన్నిటికీ జీ హుజూర్ అనడం ఘోరం. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందంటూ ఖజానా నింపుకోవడానికి కూడా ఈ వినాశకర విధానాలనే ఉపయోగించుకోవాలనుకోవడం ఇంకో దుర్మార్గం. నవరత్నాలు పేరిట రాష్ట్ర ప్రభుత్వం అమల్జేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు లబ్ధి చేకూర్చేవే. కానీ ఆ పథకాల అమలుకోసం మళ్లీ పేదలపైనే భారాలు వేయడం తగదు. వినియోగదారుల జేబుల గుల్ల జేసి ఖజానా నింపుకొనే తహతహతోనే విద్యుత్ సంస్కరణలు ఇంత జోరుగా అమల్జేస్తున్నారా అనే సందేహం కలగకమానదు. 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' పథకం కోసం ఒక ఇంట్లో ఎన్ని కుటుంబాలుంటే అన్ని కుటుంబాలకు విడివిడిగా చెత్త పన్నులేస్తున్న ప్రభుత్వం..ఇప్పుడు విద్యుత్ మీటర్ల విషయానికి వచ్చే సరికి ఎన్ని పోర్షన్లున్నా ఇంటి మొత్తానికి ఒకే మీటరు ఉండాలని షరతు పెట్టడం ఎంత మాత్రం సమంజసం కాదు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 'ఒకే మీటరు' షరతుతో నోటీసులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఏ.పి.ఇ.ఆర్.సి) నిబంధనల ప్రకారం ఇంట్లో ఎన్ని వంటగదులుంటే అన్ని విద్యుత్ మీటర్లు తీసుకునే వెసులుబాటు ఉంది. అంటే వంట గది నిర్మాణం అని కాదు. విడిగా వండుకోవడం. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ జారీ చేసిన నోటీసులో ఒక ఇంటికి ఒక మీటరు మాత్రమే ఉండాలని, అది నిబంధన అని పేర్కొన్నారు. ఇది ఇఆర్‌సి నియమావళిని ఉల్లంఘించడమే. ఏడు రోజుల్లో స్వచ్ఛందంగా రద్దు చేసుకోకపోతే మొత్తం మీటర్లను తొలగిస్తామని హెచ్చరించడం వినియోగదారుల హక్కులను కాలరాయడమే. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.63 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఒకటి మించి విద్యుత్ మీటర్లు ఉన్న కనెక్షన్లు కర్నూలు జిల్లాలో 1117 ఉన్నట్లుగా ఇప్పటికే గుర్తించారు. మిగిలిన జిల్లాల్లోనూ సర్వే ద్వారా గుర్తింపు, నోటీసుల ప్రక్రియకు కసరత్తు జరుగుతోంది. ఇంటి సముదాయాల్లో ఐదు పోర్షన్ల కంటే ఎక్కువ ఉంటేనే బోరుకు ప్రత్యేక మీటరు ఇవ్వాలని కూడా విద్యుత్ శాఖ నిర్ణయించింది. పట్టణ ప్రాంతాల్లో అలాంటి ఇళ్లకు నోటీసులిచ్చే ప్రక్రియనూ ప్రారంభిస్తున్నారు. గతంలో ఒక గృహ సముదాయంలో రెండు కంటే ఎక్కువ పోర్షన్లు ఉంటే బోరుకు ప్రత్యేక మీటరు బిగించుకునేందుకు అవకాశముండేది. ఇక ఆ అవకాశం ఉండదు. బోరు, ఇంటికి కలిపి ఒకటే మీటరు ఉంటే విద్యుత్ టారిఫ్ మారి బిల్లు భారీగా పెరిగిపోతుంది. ప్రజలపై ఎనలేని భారాలు పడటం ఖాయం. సంక్షేమ పథకాలకు 300 యూనిట్ల నిబంధన ఎలాగూ ఉంది కాబట్టి 'ఒకే మీటరు'తో యూనిట్లు పెరిగిన కుటుంబాలన్నీ సంక్షేమ పథకాలకు దూరమౌతాయి. అంటే ఇటు ఛార్జీల దరువు..అటు సంక్షేమ పథకాల కోత. ఒకే దెబ్బకు రెండు పిట్టలు. ఇలాంటి చర్యలతో పేద ప్రజలకు 'మేళ్లు' చేయాలనే ప్రభుత్వ లక్ష్యం ఒట్టి మాటగానే మిగిలిపోతోంది. విద్యుత్ వినాశకర సంస్కరణల ఫలితాల రుచిచూసిన గత పాలకుల బాటలో పయనిస్తే నిప్పుతో చెలగాటమాడటమే అవుతుంది. ప్రభుత్వం ఇలాగే మొండిగా భారాలతో ముందుకెళ్తామని భీష్మించుకుంటే కేంద్రంలో వ్యవసాయ చట్టాలను తిప్పికొట్టినట్టే ఇక్కడా వినాశకర విధానాలను, భారాల మోతను తిప్పికొట్టడం ఖాయం.

# పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సంస్థ ఆధ్వర్యంలో మనుస్మృతి దహనం.. మహిళా విముక్తి దినం

పీలేరు,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 25 : ఈరోజు పీలేరు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 94వ మనుస్మృతి గ్రంథ దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యాంగం వర్ధిల్లాలి మనుస్మృతి నశించాలి అనే నినాదాలు చేస్తూ మనుస్మృతి ప్రతులను తగులబెట్టారు .ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు తుమ్మల ధరణ్ కుమార్,నదిమి కండ్రిగ సుధాకర్ బాబు, పాలకుంట శ్రీనివాసులు, మాట్లాడుతూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రారంభించిన అహింసా ఉద్యమంలో డిసెంబర్ 25 భారతదేశంలో ఒక చారిత్రాత్మక సంఘటన, ఇది మనుస్మృతి యొక్క మూలమైన వర్ణ వ్యవస్థను సృష్టించింది. మనుస్మృతిని దహనం చేయడం దళితుల ఆగ్రహం మరియు అమానవీయ మనుస్మృతిపై వేదన యొక్క వ్యక్తీకరణ డిసెంబరు 25న మనుస్మృతి దహన్ దిన్ నిరసనగా బ్రాహ్మణీయ న్యాయ గ్రంథమైన మనుస్మృతిని



అంబేడ్కర్, ఆయన అనుచరులు తగులబెట్టారాని తెలిపారు. కార్యక్రమంలో మాలమహనాడు నాయకులు తుమ్మల ధరణ్ కుమార్,గటప్ప,పూల సురేంద్ర, బాల గంగాధర్,వల్లం ఎల్లప్ప,యం. ఆర్.పి.యస్, నాయకులు నదిమికండ్రిగ సుధాకర్ బాబు, గండికోట వెంకటేష్,దుడ్డు రామకృష్ణ, బాస్ నాయకులు పాలకుంట శ్రీనివాసులు, క్రిష్ణయ్య, వెంకటేష్,మహేష్, బిస్మిల్లా ఆటో యూనియన్ నాయకులు షేక్ బోదెషావలి, వెంకటేష్ ,ఖాదర్, రమణ, గంగయ్య, గ్రామపంచాయతీ నాయకులు ధనాని వెంకట్రామయ్య బి.యస్.పి. నాయకులు చీకటిపల్లి ఎర్రప్ప, డి.బి.యస్. యాప్, నాయకులు బద్దె భానుప్రకాశ్,పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సంస్థ నాయకులు, రామయ్య, రమణ,రఫీ,బహుజన సంక్షేమ సంఘం నాయకులు,గోపి, భరత్ కుమార్,బి.సి.నాయకులు శ్రీరాములు,వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు..

## ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛమైన తాగునీటి ప్లాంట్లను అమర్చిన హెచీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్



మంగళగిరి రూరల్,ప్రజాపాలన ప్రతినిధి : తమ స్వచ్ఛ తాగునీటి కార్యక్రమంలో భాగంగా హెచీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, తమ సీఎస్ఆర్ భాగస్వామి బాల వికాస సోషల్ సర్వీసెస్ సొసైటీ తో కలిసి ఆంధ్రప్రదేశ్లోని తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల్లో కమ్యూనిటీ నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటుచేసింది. ఈ భాగస్వామ్యంతో హెచీబీ, 63 కమ్యూనిటీ వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్స్ ను ఏర్పాటుచేసింది. ఈ ప్లాంట్స్ ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాల్లో అమర్చారు. వీటి ద్వారా 20 వేల కుటుంబాలు సురక్షిత తాగునీటిని పొందగలుగుతున్నాయి. ఈ పథక నిలకడతనాన్ని నిర్ధారిస్తూ కమ్యూనిటీలోని ప్రతి కుటుంబమూ నామమాత్రంగా ఒక్కసారి రిజిస్ట్రేషన్ ఫీజు 20 లీటర్లకు 5 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి వాటర్ ప్లాంట్ వాటర్ యూజర్ కమిటీ నిర్వహిస్తుంది. ఈ కమిటీ సభ్యులకు నీటి శుద్ధి కర్మాగారాల పట్ల పూర్తి శిక్షణను అందిస్తారు. ఇప్పటి వరకూ అమర్చిన ప్లాంట్లన్నీ కూడా సంబంధిత కమ్యూనిటీలకు బదిలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి హెచీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ జోనల్ మేనేజర్ మోహన్ వంశీ పాలెం, మాట్లాడుతూ " ఫ్లోరైడ్ ప్రభావిత నీటిని తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. దీని కారణంగా వైద్య ఖర్చులూ పెరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛమైన తాగునీరు అనేది అత్యంత ఆందోళనకరమైన అంశంగా మారింది. బాల వికాసతో మా భాగస్వామ్యంతో బీద వర్గాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ప్రయత్నిస్తున్నాము. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తున్నాము " అని అన్నారు. కమ్యూనిటీ నీటి శుద్ధి కర్మాగారాలు మొదలు పైప్ వాటర్ సరఫరా వ్యవస్థలను ఏర్పాటుచేయడం వరకూ హెచీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ క్లీన్ డ్రింకింగ్ వాటర్ ప్రోగ్రామ్ ను నీటి లభ్యత, ప్రాప్యత, అందుబాటు ధరలకు బీద వర్గాల ప్రజలకు చేరువ చేయడానికి కట్టుబడి ఉంది. ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, మధ్య ప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్రలలో క్లీన్ డ్రింకింగ్ కార్యక్రమాలకు మద్దతునందిస్తుంది.

## వాట్సప్ ఇండియా 2021 ఏడాది సమీక్ష



విజయవాడ: వాట్సప్ నేడు తన 2021 ఏడాది చివరి సమీక్షను ప్రకటించగా, మహమ్మారి సమయంలో ప్రైవేట్ మెసేజింగ్ యాప్, భౌతిక దూరం ఒక నియమంగా ఉన్న సమయంలో కోట్లాది మంది ప్రజలకు అత్యంత ఆధారపడదగిన విధానాల్లో ఒకటిగా ఎలా నిలిచిందో చూపించింది. వాట్సప్ కొవిడ్ ప్రతిక్రియల్లో ప్రభుత్వాలు, భారతదేశంలోని పౌరసేవల సంస్థలు వాట్సప్ చాట్బోట్లను నిర్మించారు.వాట్సప్ బిజినెస్ యాప్ ఉచిత యాప్ కాగా, అది చిన్న, చిరు వ్యాపారాలకు డిజిటల్ స్టోర్ ఫ్రంట్ను నిర్మించేందుకు వారికి ఆర్థిక లావాదేవీలను విస్తరించేందుకు, వారి వినియోగదారులకు మహమ్మారి సమయంలోనూ ఉత్తమ రీతిలో సేవలు అంచేందుకు మద్ధతుగా నిలిచింది. ఏడాది మొత్తం స్థిరత్వం, ఆలోచనాత్మక ఉత్పత్తల ఆవిష్కరణలు వాట్సప్కు అడ్డంకులు లేని, సురక్షితమైన, విశ్వసనీయమైన వినియోగదారుల అనుభవాన్ని ఇచ్చే లక్ష్యాన్ని మరోసారి ధృవీకరించింది. 'పేమెంట్స్ ఆన్ వాట్సప్' సామర్థ్యాన్ని ఆవిష్కరించి సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక సేవలను విస్తరించేందుకు మద్ధతు ఇవ్వడం ద్వారా ఫైనాన్షియల్ ఇన్క్లూజన్, డిజిటల్ సాధికారతతో భారత దేశాభివద్ధిని వేగవంతం చేసిందని వాట్సప్ హెడ్ ఆఫ్ ఇండియా అభిజిత్ బోస్ పేర్కొన్నారు.

## ఎ.పి.యస్.ఆర్.టి.సి.లో మహిళా కండక్టర్ల సమస్యలు పరిష్కరించాలి..



తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి : టి.ఎస్.ఆర్టీసీలో పనిచేసే మహిళల పట్ల ఎం.డి సజ్జనార్ మానవత్వాన్ని చాటుకున్నారని ప్రశంసించారు టి.ఎస్. ఆర్.టి.సి మహిళా కండక్టర్లకు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మాత్రమేడ్యూటీలు వేయాలని టి.ఎస్.ఆర్.టి.సి డిపో లకు అధికారికంగా ప్రకటించడం మహిళల పట్ల ఆయనకు ఉన్నటువంటి గౌరవం అని చెప్పుకోవచ్చని అన్నారు. మహిళా ఉద్యోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల టి.ఎస్.ఆర్.టి.సి. మహిళా కండక్టర్లందరికి ఎంతో ఆనందాన్ని కలిగించిదని అబిప్రాయపడ్డారు మహిళలు ఏ రంగంలో అయినా రాణిస్తూ ముందుకు వెళుతున్నారని వారి వారి రంగాల్లో మహిళలు ఎంతో ఒత్తిడికి గురిఅవుతున్నారని వారు కుటుంబ బాధ్యతలు భుజానికెత్తుకుని రాత్రనకా పగలనకా కుటుంబ సభ్యులకు ఎక్కువ సమయం దూరంగా ఉంటూ బాధను దిగమింగుతూ పనిలో ఎంత ఒత్తిడి ఉన్న మొక్కవోని దీక్షతో తమ బాధ్యతలను నెరవేరుస్తారని అలాంటి సమయాల్లో కుటుంబానికి దూరంగా ఉన్నామన్న బాధను ఉగ్గ పట్టుకుని పని భారం మోస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తారని అలాంటి మహిళల బాధలను అర్థం చేసుకుని వారికి ఉదయం 8 గం"నుండి రాత్రి 8" వరకు మాత్రమేడ్యూటీలు అలాట్ చేయమనడం హర్షణీయమన్నారు ఈ నిర్ణయం మహిళా కండక్టర్లందరికీ ఎంతో ఆనంద దాయకంగా ఉంటుందని తెలంగాణ తరహాలోనే ఏ.పి ప్రభుత్వం కూడా ఎ.పి.యస్.ఆర్టీసీ లో పనిచేసే మహిళా కండక్టర్ల కష్టాలను గుర్తించి వారికి నైట్ డ్యూటీలు వేయకుండా ఉదయం 8"గం"నుండి రాత్రి 8"గం" వరకుమాత్రమే డ్యూటీలు వేసే విదంగా చర్యలు తీసుకోవాలని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర టి.యన్.టి.యు.సి తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## శాంతి సేవా సొసైటీ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ




కడప, ప్రజాపాలన ప్రతినిధి : మానవుని జీవితంలో సంతృప్తి పడే సందర్భం ఆకలి తీరడం తోనే, తను సంతృప్తి పొందగలడని, కడప నగరంలోని ప్రముఖ బిల్డర్, అండ్ కాంట్రాక్టర్ హరికృష్ణ అన్నారు. మద్దూరి రవి కుమార్ ఆర్థిక సహాయంతో శాంతి సేవా సొసైటీ ఆధ్వర్యంలో కడప రిమ్స్ జనరల్ హాస్పిటల్ నందు క్రీస్తు జయంతి క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని 60 మంది రోగులకు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ఎంత ఉన్న ఇంకా కావాలని కోరుకునే మనిషి ఆకలి తీరిన తర్వాత మరేమీ ఆశించడని, ఆకలి తీర్చడం ఎంతో పుణ్య కార్యం అని ఆయన అన్నారు. క్రిస్మస్ పండుగను ఇంటిలోనే జరుపుకో కుండా, ఇలా రోగుల మధ్య జరుపుకొని వారి ఆకలి తీర్చడం అభినందనీయమని రవి కుమార్ వారి కుటుంబాన్ని ను అభినందించారు. ఈ రోజు అనేక మంది విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నారని ఆయన వివరించారు, పేదవారు అర్థ ఆకలితో అనారోగ్యంతో అప్పులతో కాలం వెళ్లబుచ్చుతున్నారని అలాంటి వారికి ఆకలి తీర్చడం ఎంతో సంతృప్తినిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మడగలం ప్రసాదు, సొసైటీ సభ్యులు మద్దూరి రవి కుమార్, మడలం విజయ్, శిరోమణి, చరణ్, చందన్, తదితరులు పాల్గొన్నారు.

## లోకానికి క్రీస్తు జననం ద్వారా ఒక నూతన వెలుగు ప్రసరించింది: డాన్ బోస్కో ప్రిన్సిపాల్ ఫాదర్



కడప జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి: లోకానికి క్రీస్తు జననం ద్వారా ఒక నూతన వెలుగు ప్రసరించిందని, డాన్ బోస్కో ప్రిన్సిపాల్, ఫాదర్ జ్ఞాన ప్రకాశం.ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ అబ్రహాం అన్నారు. క్రీస్తు జయంతి క్రిస్మస్ పండుగ సందర్భంగా 24,వ తేదీ అర్ధరాత్రి దివ్యబలిపూజను వారు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వాసుల నుద్దేశించి వారు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా సకల జాతి జనులు నిర్వహించుకునే ఏకైక పండుగ క్రీస్తు జయంతి క్రిస్మస్ అని వారు తెలిపారు. పరలోకము భూలోకము ఆనందం నాదాలతో సంబరాలు ఆకాశాన్ని అంటేలా జరుపుకునే పండుగ క్రీస్తు జననం ఒకటేనని వారు అన్నారు. క్రిస్మస్ పండుగకు ఉన్న ప్రాధాన్యతే వేరని సామాన్యమైన ప్రజలు క్రీస్తు జయంతి కొరకు ఎదురుచూస్తూ, తమని తాము సిద్ధపరుచుకునే పండుగే క్రిస్మస్ అని వారు గుర్తు చేశారు. దేశానికి ప్రాముఖ్యమైన వ్యక్తి జయంతి రోజున ఎంతో ఆర్భాటాలు చేస్తున్న ఈ రోజుల్లో, ప్రపంచానికే దిక్సూచి అయిన క్రీస్తు జయంతి ఇంకెంత ప్రాధాన్యత సంతరించుకుంటుంది అని వారు అన్నారు. క్రీస్తు ప్రభువుకు జన్మనిచ్చిన మరియ తల్లి ఎంతో ధన్యురాలిని తరతరముల వారు తల్లిని ఎప్పటికీ మరులేరని తన బిడ్డల కోసం అనునిత్యం వారిని కాచి కాపాడుతుందని వారు తెలిపారు.విశ్వాసులందరికి క్రీస్తు జయంతి శుభాకాంక్షలు తెలిపి, క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.25 వ తేదీ ఫాదర్ అబ్రహాం దివ్యబలిపూజను సమర్పించారు. ఈ కార్యక్రమంలో తోటి గురువులు రాజేష్, సహాయక గురువులు బాలశౌరి, ఆరోగ్యమాత అమ్మ గార్లు, విచారణ కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.



## మనుస్మృతి శాస్త్రాన్ని మరోమారు దహనం చేసిన ప్రజా సంఘాల నాయకులు

తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి : డిసెంబర్ 25, 1927 రోజున ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత డా బి. ఆర్. అంబేడ్కర్ ఆనాటి చాంధస హిందూ సమాజాన్ని, వేల సంవత్సరాలుగా అగ్రవర్ణ బ్రాహ్మణ మనువాదులు భారత సమాజాన్ని అసమానతలమయం చేసి భారతదేశాన్ని విదేశీయులు పరిపాలించే విధంగా తయారు చేసిన "మనుస్మృతి శాస్త్రాన్ని" ఆరువేల అనుచరుల ముందు మహద్ చెరువు సమీపాన మంట కలిపారని, ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ రోజు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం మరియు ఎస్.సి., ఎస్.టి., బి.సి. జెఏసి, మాలమహానాడు, అంబేడ్కర్ యువజన సంఘాలు కలిసి నేటికి ఈ సమాజాన్ని పట్టి పీడిస్తున్న మనువాదులకు హెచ్చరిక చేసే విధంగా స్థానిక అంబేడ్కర్ విగ్రహం (ఎ పి ఎస్ ఆర్ టి సి) వద్ద మనుధర్మ శాస్త్రాన్ని మరోమారు తగలబెట్టి డాక్టర్ పరమశివన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పాలకులు రాజ్యాంగాన్ని అమలు చేసి సమాజములో అన్ని కులాలకు, వర్గాలకు డా బాబా సాహెబ్ అంబేడ్కర్ కలలు కన్న సమసమాజాన్ని నిర్మించారని అన్నారు.ఇప్పటికైనా పాలకులు దళితులపై, స్త్రీలపై జరుగుతున్న దాడులను అరికట్టి అందుకు బాద్యులైన ఆర్.ఎస్.ఎస్., బజరంగదళ్, విశ్వ హిందూ పరిషత్ మొదలగు సంస్థలను వెంటనే రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డా పి. పరమశివన్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం మరియు అంబేడ్కర్ టి.వి. డైరెక్టర్, వారు జిల్లా లోని దళిత సంఘాలన్ని వారి వారి పట్టణాలలో ఈ మనుస్మృతిని దహన కార్యక్రమాన్ని చేపట్టి దళిత బహుజనులకు మనోధైర్యాన్ని కలుగుజేయాలని కోరినారు. ఈ కార్యక్రమములో పి. ఇంద్రముని, బి. ద్వారకా, కె. రామ్మూర్తి, పి. చిరంజీవి, సి. రెడ్డెప్ప, టి. శ్రీహరి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సీజన్లో తిరిగివచ్చిన రెడ్ డాట్ సేల్




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న రెడ్ డాట్ సేల్తో ఈ పండుగ సీజన్ను మరింత అందంగా మార్చుకోండి. దేశవ్యాప్తంగా డిసెంబర్ 10వ తేదీ నుంచి సోచ్ స్టోర్ల వద్ద, ఆన్లైన్లో ఈ అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఈ సేల్లో భాగంగా ఆకర్షణీయమైన రీతిలో 50 శాతం వరకూ రాయితీని విస్తృతశ్రేణిలో చీరలు, సల్వార్ సూట్లు, కుర్తీలు, టునిక్స్, డ్రెస్ మెటీరియల్స్పై పొందవచ్చు. సోచ్ రెడ్ డాట్ సేల్ లో విభిన్నమైన రంగులలో కాటన్, చందేరీ కుర్తీలు ఉంటాయి. ఆకర్షణీయమైన డిజైన్లలో సల్వార్సూట్లు ఉండటంతో పాటుగా డిస్కౌంట్లో లభిస్తున్న చీరలు సైతం వైవిధ్యంగా ఉంటాయి. కాటన్, సిల్క్, జార్జెట్, టిష్యూ, నెట్ శ్రేణి నుంచి మీరు ఎంచుకోవచ్చు. కుర్తీల శ్రేణి 499 రూపాయలతో ఆరంభమైతే, కుర్తీసెట్స్ 998 రూపాయలు, సల్వార్ సూట్లు 1498 రూపాయలతో, చీరలు 998 రూపాయల శ్రేణిలో లభ్యమవుతాయి.

## శ్రీగోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో పేదలకు అన్నవితరణ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురుస్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు కొనియాడారు. ఈ మేరకు శనివారం గాంధీనగర్, రైల్వే స్టేషన్, వాంబే కాలనీ మాతృదేవో సంస్థ వృద్ధులకు కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పేదలకు అన్నవితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత కొన్ని నెలలుగా 100మందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దాతలు మోహన్ పబ్లికేషన్స్ రామచంద్రరావు, ఒగ్గు నాగమల్లేశ్వరరావు ల సహకారంతో అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిలాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుప్పాల సాంబశివరావు, సారంపాటి దుర్గాప్రసాద్, దత్తిజ్యోతి, ఏనుగుల వెంకట శ్రీనివాస్, పాల్గొన్నారు.

## శాంతి మార్గం ఏసుక్రీస్తు సందేశం



భీమవరం, డిసెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనించాలని అదే ఏసుక్రీస్తు సందేశమని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా శనివారం కొవ్వాడ అన్నవరం గ్రామానికి చెందిన పలువురు పార్టీ నేతలు స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ శాంతితోనే సమాజాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏసుక్రీస్తు ప్రబోధించిన శాంతిమార్గం అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రేవులగడ్డ రాజ్ కుమార్, సత్యానందం, ప్రకాష్, తాళ్లూరి బెనహర్, గంటా రత్నం, ముక్కు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## తెరాసలో చేరిన రంగపెట్ మాజీ సర్పంచ్ - ఆహ్వానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



సారంగాపూర్, 25 (ప్రజాపాలన ప్రతినిధి) సారంగాపూర్ మండల్ రంగపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద రమేష్ గ్రామ నాయకులు శంకర్ నర్సయ్య దావోదర్ అంజన్న రాజేష్ తిరుపతి గంగమల్లు అనంతరావు లింబాద్రి సైదా రాజు చిన్న నర్సయ్య తదితరులు చేరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాల పట్ల ఆకర్షితులై గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకంటి తిరుపతి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి టీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ సర్పంచులు డిల్లీ రామారావు రమణరావు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి రాఘవ రెడ్డి 4వ వర్ధంతి కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు..



పాలేరు డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి : ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి తండ్రిగారైన రాఘవ రెడ్డి గారి 4వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా వారి స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో పాల్గున్న రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య,కొనిజర్ల ఎంపీపీ గోసు మధు,రైతు బంధు కమిటీ అధ్యక్షులు(వైరా) మిట్టపల్లి నాగేశ్వరరావు, టీఆర్ఎన్ పార్టీ జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు,దొండపునేని రామారావు, రాయల పుల్లయ్య,పోట్లపల్లి శేషగిరిరావు,తాళ్లూరి చిన్న పుల్లయ్య, ఏలూరి శ్రీనివాసరావు,ధర్నా శేఖర్,పొలా శ్రీను,మచ్చ రామారావు, ఫణితి సైదులు,సురభి వెంకటప్పయ్య,తేజవత్ మదన్, తిరుపతి రావు,షైక్ జాన్ పాషా,తదితరులు పాల్గొన్నారు


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## పట్లూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

### సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్





వికారాబాద్ బ్యూరో 25 డిసెంబర్ ప్రజాపాలన : పట్లూరు గ్రామాభివృద్ధికి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ 3 లక్షల రూపాయలను మంజూరు చేశారని గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మర్పల్లి మండల పరిధిలోని గ్రామాల కంటే మెరుగైన అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలోని 14 వార్డులలో అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన స్పష్టం చేశారు. ప్రతి రోజు వార్డుకు ఒకటి చొప్పున తిరిగి తీవ్ర సమస్యలను గుర్తిస్తున్నామని వివరించారు. అత్యవసరం అందరికి ఉపయోగపడే సమస్యను ముందుగా గుర్తించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. గ్రామాభివృద్ధిలో భాగంగా పాడుబడిన బావులను, పాడుబడిన ఇండ్లను గుర్తించామని అన్నారు. అందులో భాగంగా కోమటి నందయ్య ఇంటి దగ్గర ఉన్న పాడుబడిన బావిని పూడ్చివేశామని ఉద్ఘాటించారు. పద్మరామయ్య, పద్మ నర్సిములు, పద్మ రాచయ్యల పాడుబడిన ఇండ్లను కూల్చామని తెలిపారు. పట్లూరు గ్రామాభివృద్ధికి ఆర్థిక సహకారం అందజేసిన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. పద్మ నర్సిములు ఇంటి నుండి కోమటి నందయ్య ఇంటి వరకు అండర్ డ్రైనేజి పనులు ప్రారంభించామని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన నిధులతో 70 మీటర్ల పొడవు అండర్ డ్రైనేజీ నిర్మాణం చేయనున్నామని పేర్కొన్నారు.

## భరత మాత ముద్దు బిడ్డ భారత రత్న మార్గదర్శి అటల్ బీహారీ వాజపేయి 97వ జయంతి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 25ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి వర్ధంతి సందర్భంగా దేశానికి మరెన్నో సేవలందించారని నేతగా నిలిచారని ఈ సందర్భంగా వినోభానగర్ స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధుల ఆశ్రమంలో ఉదయం పండ్లు ,బ్రెడ్ నిత్య అవసరసరుకుల కోసం నగదు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లో కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు వనపర్తి జిల్లా ఇంఛార్జి బోసుపలి ప్రతాప్, అసెంబ్లీ ఇంచార్జ్ కొత్త అశోక్ గౌడ్, స్దానిక మునిసిపల్ కౌన్సలర్ ముత్యాల భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొరెడీ అర్జున్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర 0బీసీ మోర్చా కార్య వర్గ సభ్యులు తాళ్ళ వెంకటేశ్, ఏన్ను యాదగిరి రెడ్డి, జిల్లా కార్య వర్గసభ్యులు నర్సింహారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి,లింగం శ్రీకాంత్,వేణు గోపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మండల, బూత్ అధ్యక్షులు మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు మార్గమే శాంతి మార్గం ..

### క్రిస్టమస్ వేడుకల్లో పాస్టర్ మేకల ప్రసాద్ రావు..



తల్లాడ, డిసెంబర్ 25 (ప్రజా పాలన న్యూస్):మానవాళి మనుగడ కోసం యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని, ప్రతిఒక్కరూ ఆయన చూపిన ప్రేమ, దయ, శాంతి మార్గంలో నడవాలని టీపీసీసీ రాష్ట్ర కోశాధికారి పాస్టర్ మేకల ప్రసాదరావు సూచించారు. శనివారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలోని బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత చర్చిలో ఆయన క్రిస్మస్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పాస్టర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవాళి కోసం ముళ్ళకంపలు అడ్డువచ్చినప్పటికీ తన రక్తాన్ని ధారపోసి తిరిగి సజీవుడై మూడవరోజు ఈ లోకానికి వచ్చారని గుర్తుచేశారు. ఆయన జన్మించిన వెంటనే లోకానికి గొప్ప వెలుగులతో నిండిపోయిందన్నారు. అనంతరం వృద్ధులకు, వితంతువులకు ఉచితంగా జాకెట్లు పంపిణీ చేశారు. క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి వేడుకల్లో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దుర్గాప్రసాద్, సుధాకర్, గ్రామ పెద్దలు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లాడలో మిర్చి రైతులకు అవగాహన సదస్సు..




తల్లాడ, డిసెంబర్ 24 (ప్రజా పాలన న్యూస్):తల్లాడకు చెందిన మిర్చి రైతు గోపాల్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి మిర్చి తోటలో రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కావేరి సీడ్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంపెనీ రీజనల్ బిజినెస్ మేనేజర్ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ కావేరి సీడ్ కంపెనీకి సంబంధించిన (కెహెచ్ పీహెచ్) 206 మిర్చిరకం విత్తనాలు సాగుచేసిన రైతులకు అధిక దిగుబడులు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం మిర్చి పంటకు ప్రతికూల పరిస్థితులు ఉండి చీడపీడలు వచ్చినప్పటికీ వాటిని తట్టుకుని అధిక దిగుబడిని ఇచ్చిందన్నారు. రైతులు ఈ విత్తనాలు సాగు చేస్తే మంచి ఆశాజనకంగా తోటలు ఉంటాయని తెలిపారు. మిర్చి తోపాటు అన్ని రకాల కూరగాయల విత్తనాలు కావేరి సీడ్స్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. రైతులకు సేవ చేయాలనే ఉద్దేశంతో కంపెనీవారు తక్కువ ధరతో అధిక దిగుబడి వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత తోటలను పరిశీలించిన రైతులు మిర్చి కాయలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్, కృష్ణ తులసి చౌదరి, పురుషోత్తం, రామకృష్ణ, చిట్టి బాబు, రవీందర్, తల్లాడ రైతులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుండ్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాఘవరెడ్డికి నివాళులర్పించిన తుమ్మలపల్లి రమేష్..




తల్లాడ, డిసెంబర్ 25 (ప్రజా పాలన న్యూస్): ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తండ్రి రాఘవరెడ్డి నాలుగో వర్ధంతి శనివారం నారాయణపూరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నారుగూడెం టిఆర్ఎస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పొంగులేటి రాఘవరెడ్డి ట్రస్ట్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో తనదైన ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి లతో కొద్దిసేపు మాట్లాడారు. నివాళులర్పించిన వారిలో వారి వెంట సూదా శీను, రాగం రమణ ఉన్నారు.

## మాజీ ప్రధాని బీవాజ్ పాయ్ జన్మదిన వేడుకలు...



బీరుపూర్, డిసెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి): మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీరుపూర్ మండల్ మంగేల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మంగేల గ్రామ శాఖ అధ్యక్షునిగా బంక నగేష్ మంగేల బిజెపి గ్రామ నాయకులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఎనగందుల చంద్రశేఖర్ మండల ఉపాధ్యక్షులు దుంపేట మల్లేష్ మండల ఐటీ సెల్ కన్వీనర్ దుంపేట రాజేందర్ దళిత మోర్చా మండల్ అధ్యక్షులు నారపాక ప్రభాకార్ అరె నారాయణ దుంపేట బుమేష్ సాయనవేని సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన పలువురు యువకులు...



బీరుపూర్, డిసెంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ చిన్న కొల్వాయి గ్రామంలో మండల్ ఇంచార్జ్ చిలుకమర్రి మదన్ మోహన్ సమక్షంలో తొడసం ఏసురు ఆధ్వర్యంలో 20 మంది యువకులు భారతీయ జనత పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎనగందుల చంద్రశేఖర్ ఓబీసీ మండల్ అధ్యక్షుడు సంతోష్ తొడసం ఇసురు చిక్రం రామచంద్రం కొమురం భీమ్ చిక్రం రమేష్ రాజేందర్ గణేష్ గంగారాం బుజంగ్ జైతు రామచంద్రం అంబరావ్ సురేష్ రాజు రథంయ్య జగన్ కేశవరావు రాము రత్నాకర్ తదితరులు పార్టీలో చేరారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి



వెల్గటూర్, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండల కేంద్రంలో కిసాన్ మోర్చా మండల శాఖ అధ్యక్షులు రావు హన్మంతరావు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీ:శే అటల్ బిహారి వాజపేయి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి శనివారం రోజు ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు దుర్గం రమేష్ ,మండల ప్రధాన కార్యదర్శి రాయిల్ల రాజు, కార్యదర్శి జక్కుల రాజ్ కుమార్,మండల ఒ.బి.సి మోర్చా ఉపాధ్యక్షులు బండారి గంగాధర్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు జిడ్డుగు కొమురయ్య, బి.జే.వై.యం మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల అంబారీష్ కార్యకర్తలు దుర్గం రాజు,బండారి సతీష్, దుర్గం రంజిత్, బెడ్డల మణి, ఎర్రోళ్ల దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ భవనానికి, శివాజీ విగ్రహానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



కోరుట్ల,డిసెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి,చత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ చేశారు.ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సంఘ భవన నిర్మాణానికి పది లక్షల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కుల సంఘాల అభివృద్ధికి పాటు పడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,సర్పంచ్ సరదా లింగారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అనిల్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ భూమా రెడ్డి,శ్రీ వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ రాజేష్ ,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భాష చంద్రశేఖర్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు గంగారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు సందయ్య, రాజేందర్, భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుగ్గిళ్ళ సురేష్, ప్రియాంక ,మహిళా సంఘ సభ్యులు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## పేదింటి వివాహానికి కౌన్సిలర్ నరేష్ చేయూత



కోరుట్ల,డిసెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి):అటల్ బీహార్ వాజపేయి జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోనీ నిరుపేద కుటుంబానికి చెందిన మార్తా రాజు-మణీ వివాహానికి 22 వార్డ్ కౌన్సిలర్ మడవేణి నరేష్ 50కిలోల బియ్యం సహాయం చేసారు.వార్డులోనీ అనాధలకు, వృద్దులకు వార్డు ప్రజలకు అండగా వుంటున్న కౌన్సిలర్ మడవేణి నరేష్ నీ వార్డ్ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గోనెల రాజశేఖర్,అందే వంశీ, చెట్లపెల్లి వెంకటేష్, తుం ప్రవీణ్, మడవేణి రాజేష్ లుపాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ముద్రలు

కొన్ని సంగతులు, పరిణామాలు వెంటనే అర్థం కావు. వాటిని విశ్లేషించాలని కూడా తోచదు. అది విశ్లేషించాల్సిన అంశం అని కూడా గుర్తుకు రాదు. 1998లో 50వ జన్మదినం సందర్భంగా 50వ జన్మదిన స్వర్ణోత్సవ సంచిక తీసుకురావడానికి ఆహ్వానసంఘం పూనుకున్నప్పుడు బాల్య జ్ఞాపకాల కోసం అనేకసార్లు క్లాస్‌మేట్లు, స్నేహితులం చర్చించుకుంటూ బాల్యాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది. 50 ఏళ్ళ స్వర్ణోత్సవ జన్మదిన సంచికలో సంక్షిప్తంగా కొన్ని వివరాలను రాయడం జరిగింది. అలా బాల్య జ్ఞాపకాలు, విశేషాలు సేకరించడానికి చేసిన చర్చలు, సంప్రదింపుల్లో ఆసక్తికరమైన ఎన్నో విశేషాలు వెలుగులోకి వచ్చాయి. నా చిన్ననాటి స్నేహితుల్లో తల్లి గానీ, తండ్రిగానీ లేని వాళ్ళే ఎక్కువ. ఇలా సింగిల్ పేరెంట్ పిల్లల మధ్యనే దశాబ్దాల పాటు స్నేహం కొనసాగడానికి ఏదో మానసిక ఐక్యత అంతర్లీనంగా మాకు తెలియకుండానే కొనసాగుతూ వచ్చిందని అన్పించింది. ఎన్నో ఏళ్ళు గతించిన తర్వాత ఇప్పటికీ సంబంధంలో ఉంటూ కొనసాగుతున్న బాల్యస్మృతుల వివరాలను ప్రశ్నించుకుంటే ఈ కోవకు చెందినవాళ్ళే ఎక్కువ. బహుశా సింగిల్ పేరెంట్ పిల్లలపై తల్లి లేక తండ్రి అదుపు ఆజ్ఞలు చాలా తక్కువేమో. ఎందుకంటే వాళ్ళు పని చేసుకొని బతకాలి. మేం బడికిపోయి స్నేహాలు తిరగాలి. అందువల్ల మమ్మల్ని కంట్రోల్ చేయడం వారితో కాలేదు. అందువల్ల మా స్నేహాలు ఆత్మీయంగా కొనసాగి నట్టున్నాయి. ఆశ్చర్యం కలిగించిన విషయాల్లో ఇదొకటి.

స్థల మార్పిడి కోసం ఆమ్మ అన్నను, నన్ను, తమ్మున్ని తీసుకొని కోరుట్లలో కాపురం పెట్టింది. సి. ప్రభాకర్, కాంతక్క ఇంట్లో కిరాయికి ఉండేవాళ్ళం. కోరుట్లలో అమ్మ బీడీలు చేసింది. మిట్టపల్లి రాజయ్య, సంగమ్మ, పెద్దమ్మలు అప్పటికే అచలతత్వ గురోబోధ చేస్తూ తిరుగుతున్నారు. నడిపినాన్న మిట్టపెల్లి లక్షిరాజం పెండ్లి రవికలకు పనికొచ్చే పట్టు రైక బట్ట నేస్తుండేవాడు. ఎవరి నుండి ఏమీ ఆశించడానికి లేక బీడీల కంపెనీయే ఒక బ్రాంచి జగిత్యాల్లో కావాలని పోరాటం చేసి వేయించుకున్నారు.

జగిత్యాలకు వచ్చాక బాలె వెంకట్రాజమ్మ పెద్దాయికి తోడుకోసం కొంత కాలం బాలాజీ ఫంక్షన్ ప్యాలెస్ పక్క బిల్డింగ్‌లో వెనక గదిలో ఉన్నాము. డాక్టర్ బాలె ఈశ్వరయ్యను చదివిస్తూ ఉండేది పెద్దాయి. వెంకట్రాజక్క, అమ్మ జాప్తాపురం కుదురు నుండి అక్క చెల్లెళ్ళవుతారు. అల్లిపురంలో రావాల్సిన ఆస్తి యివ్వకపోవటాన వెంకట్రాజక్క ఒంటరి పోరాటం చేసింది. అపుడు అమ్మ మద్దతుగా, తోడుగా ఉండడం కోసం మేం కొంత కాలం వారితోపాటు వున్నాము.

మాకు వెల్లుల్లలోని ఎల్లమ్మకు మొక్కు ఉండేది. జగిత్యాలనుండి తాత, అమ్మ అన్న, నేను, తమ్ముడు, అమ్మమ్మ కల్సి 35 కి.మీ. కాలినడకన మెట్‌పల్లి చేరాము. మెట్‌పల్లి పక్కన రెండు కిలోమీటర్ల దూరంలో వెల్లుల్ల ఎల్లమ్మ గుడి. ఆ ఎల్లమ్మకని పెంచిన కోడి పుంజు ముదిరిపోయి ఉండకడానికి చాలా టైం తీసుకుంది. నడిసిన అలసటతో తినలేకపోయాము. కాస్త తినగానే నిద్ర వచ్చేసింది. వర్షాకాలంలో క్లాక్ టవర్ వద్ద మోకాలి నీళ్లు నిలిచేవి. పాత గంజ్ వద్ద మోరీ కాడ కాగితప్పడవలు వేస్తూ, అవి పోతున్న దిక్కులు చూస్తూ గడిపేవాళ్లం. అప్పటికి మాకదొక పెద్ద జలపాతంలా ఆనందంగా ఉండేది. ఖిలా దగ్గరే స్కూలు. ఖిలా కందకంలోని నీళ్ళల్లో ఎన్నో తామర, కలువపూలుండేవి. మెట్ల మీదుగా దిగి ఈది తెస్తే మేం అడిగి తీసుకునేవాళ్లం. అప్పుడు ఖిలాకున్న చెక్క గేట్లు పొయ్యిలోకి కొట్టుకుపోయేవారు.

మాయిల్లు ఊరికి తూర్పున. మర్కజీ బడి ఊరికి పడమర. ఇపుడు నడవడానికే యాష్ట వస్తుంది. అపుడు మూడు పూటలు నడిచేవాళ్లం. దాదాపు రెండు కిలోమీటర్లుంటుంది. మధ్యాహ్నం అన్నానికి యింటికి వెళ్లేటప్పుడు స్పృహ తప్పి పడిపోయేవాన్ని. కాసం గంగాశంకర్, వాళ్ల నాన్న నీళ్లుచల్లి లేపి తమ యింటికి తీసుకుపోయేవారు.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

## క్రిస్మస్ సందర్భంగా ప్రముఖ రాజకీయ నాయకులు చర్చిలో ప్రార్థనలు



మధిరడిసెంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి క్రైస్తవులకు అతి ముఖ్యమైన పండుగలలో ఒక క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు ఆనందోత్సవాలతో నిర్వహించేందుకు చర్చిలను ముస్తాబు చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో మధిర మండలం మున్సిపాలిటీ పరిధిలో తెలుగు బాప్టిస్ట్ చర్చిని రంగురంగుల విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. చర్చి ముందు పెద్ద స్టార్ ను ప్రత్యేకంగా తయారు చేసి ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఆర్సీఎం చర్చి, సి.ఎస్.ఐ చర్చి, హెబ్రోన్, పెంతుకోస్తు, క్రీస్తు సంఘం, హొసన్నా , దహించు అగ్ని, దైవ స్వరూపి, కల్వరి టెంపుల్, తదితర చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఏసుక్రీస్తు పశువుల పాకలో జన్మించినందున చర్చిల ముందు పశువుల పాకలను సైతం ఏర్పాటు చేశారు. లోక రక్షకుడైన ఏసుక్రీస్తు జన్మించినప్పుడు ఆకాశంలో ప్రత్యేకంగా ఒక నక్షత్రం ఏర్పడటంతో దానికి గుర్తుగా క్రైస్తవ సోదరులు తమ తమ గృహాలపై స్టార్లను ఏర్పాటు చేసుకున్నారు. మధిర డివిజన్లో బ్రిటిష్ కాలం హయాంలో నిర్మించిన మధిర మండలం బయ్యారం ఆర్సీఎం చర్చి ఆర్సీఎం చర్చి చిం చర్చిల్లో ఈనెల 24న జరిగే అర్ధరాత్రి పూజలకు క్రైస్తవ సోదరులు భారీ సంఖ్యలో హాజరు కానున్నారు. ప్రతి సంవత్సరం బయ్యారం చర్చిలో జరిగే ప్రార్థనలకు స్థానిక ఎమ్మెల్యే సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులురు. హాజరుమధిర ఆర్సీఎం చర్చిలో జరిగే ప్రార్థనలకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ వసంత రాణి దంపతులు హాజరుక్రిస్మస్ పర్వదినం వివిధ పార్టీ నాయకులు చర్చిలో ప్రార్థన చేసే క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారుసందర్భంగా క్రైస్తవ సోదరులందరూ నూతన వస్త్రాలు కొనుగోలు చేసే ఆనవాయితీ ఉండటంతో పట్టణంలో బట్టల దుకాణాలు క్రైస్తవులతో కిటకిటలాడుతున్నాయి.

## మరణించిన పలు కుటుంబాలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ఉపేందర్రెడ్డి, పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య..



పాలేరు డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి :నెలకొండపల్లి మండలం చెన్నారం గ్రామం. దండా కృష్ణయ్య గారి కుమారుడు దండా శ్రీనివాసరావు, మరణించినా విషయాన్ని పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, గారికి తెలియజేడంతో మండలం పార్టీ అధ్యక్షులు ఉన్నాం బ్రమ్మయ్య ద్వారా బాధిత కుటుంబానికి 10000/ రూపాయలు ఆర్థిక సహాయం ను అంది%శీ%చ్చారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు శాగంటి మధుసూదన రావు, పార్టీ అధ్యక్షులు కిలారు వెంకటేశ్వర్లు, గంజికుంట్ల వెంకన్న,చింతనిప్పు సైదులు, నల్లమల్ల వెంకటేశ్వర్లు, కొదాటి శ్రీనివాసరావు,బట్టపోతుల కిరణ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా ఎస్పీగా ఎన్. కోటిరెడ్డి: బదిలీపై వెల్లనున్న ఎస్పీ ఎం.నారాయణ



వికారాబాద్ బ్యూరో 25 డిసెంబర్ ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎం.నారాయణకు ప్రభుత్వం స్థానచలనం చేసింది. జిల్లా కొత్త ఎస్పీగా ఎన్.కోటిరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్ హోదాలో ఉన్న ఎన్. కోటిరెడ్డి మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో 30 మంది ఐపిఎస్‌లను బదిలీ చేసింది. ఇందులో భాగంగా ఎన్.కోటిరెడ్డిని వికారాబాద్ జిల్లా ఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత మూడేళ్ళుగా జిల్లా ఎస్పీగా ఎం.నారాయణ తన విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ఇటీవల ఆయనకు ప్రభుత్వం ఐపీఎస్‌గా పదోన్నతి కల్పించింది. జిల్లాలో తనదైన ముద్ర వేశారు ఎస్పీ నారాయణ. నిషేధిత గుట్కా రవాణా, అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపారు. టాస్క్‌ఫోర్స్‌ను ప్రవేశ పెట్టి గుడుంబా, గంజాయి సాగులపై కఠిన చర్యలు తీసుకున్నారు.

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



వికారాబాద్ బ్యూరో 25 డిసెంబర్ ప్రజాపాలన : శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం శర్మ దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా స్వామి వారికి అభిషేకం చేయడం జరిగింది. రామలింగేశ్వర స్వామికి ఇక్కడ ఉన్నటువంటి ఆలయ చరిత్ర వివరించడం జరిగింది. తాను దివ్యమైన అతి పురాతనమైన ఈ దేవాలయానికి వచ్చి అభిషేకించి నందుకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రం కాశీ విశ్వనాధ క్షేత్రంగా ఉందని అభివర్ణించారు. న్యాయమూర్తికి ఆలయ అర్చకులు శివ శంకర్ స్వామి శ్రీకాంత్ స్వామి వేద మంత్రోచ్చారణలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## పాలేరు ఎమ్మెల్యే కందలా ఉపేందర్ రెడ్డి పై వ్యక్తి గత విమర్శలు చేస్తే సహించం ఉన్నం బ్రహ్మయ్య..



పాలేరు డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి :ప్రశాంతంగా ఉన్న పాలేరు లో చిచ్చు పెట్టేందుకు భట్టి ప్రయత్నిస్తున్నాడు. కచ్చితంగా పాలేరు కు వస్తే భట్టిని అడ్డుకుంటాం...ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి పై చేసిన వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి.తన కుటుంబ సభ్యులను అనగదొక్కి రాజకీయాల్లో పైకొచ్చిన చరిత్ర భట్టి విక్రమార్కది.....గత ముప్పై సంవత్సరాలుగా కాంట్రాక్టర్ వృత్తి లో ఉన్న ఉపేందర్ రెడ్డి కాంట్రాక్టుల కోసం పార్టీ మారారనడం హాస్యాస్పదం.ఏ వ్యాపారం లేని భట్టి 100ల కోట్లకు ఎలా పడగలెత్తరు....అభివృద్ధి కోసమే ఉపేందర్ రెడ్డి పార్టీ మారారు తప్ప తన సొంత ప్రయోజనం కోసం....ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ తో లాలూచీ పడి పబ్బం గడుపుకేనే నాయకుడు భట్టి విక్రమార్క ఉపేందర్ రెడ్డి పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకొం...మీడియా సమావేశంలో టిఆర్ఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,అనుబంధం కమిటీల నాయకులు.

## రైతు 350 గడ్డిమోపుల దగ్ధం..



పాలేరు డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి :పైనంపల్లి గ్రామంలో గత రాత్రి అనుమానస్పదంగా జరిగిన అగ్నిప్రమాదంలో రెడ్డి మల్ల సత్యనారాయణ రెడ్డి ,రెడ్డి మల్ల లక్ష్మారెడ్డి కి చెందిన సుమారుగా 350 గడ్డిమోపు లు గల 2 గడ్డివాములు అగ్నికి ఆహుతి అయ్యాయి ప్రమాద స్థలిని పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చిన గ్రామ సొసైటీ చైర్మన్ డా.నాగుబండి శ్రీనివాస రావు, మండల రైతు బంధు సభ్యుడు మార్గాన్ని పద్మారావు ,గ్రామ రైతు బంధు కన్వీనర్ వీరారెడ్డి సొసైటీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి ,జ్ఞాన కుమార్ రెడ్డి , తాళ్లూరి సత్యనారాయణ, రెడ్డి మల్ల సత్యనారాయణ రెడ్డి మల్ల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సమేతంగా సీఎల్పీ నేత భట్టి ప్రత్యేక ప్రార్థనలు



మధిర డిసెంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి :క్రిస్మీస్ పరువదినాన్ని పురస్కరించుకుని మధిర మండలం బయ్యారం చర్చ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత, మధిర శాసనసభ్యులు,గౌ"శ్రీ. లిభట్టి విక్రమార్క మల్లు-నందినమ్మలి దంపతులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూమధిర నియోజకవర్గ పట్టణ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఒక్కరూ ప్రేమ పంచుతూ,ఇతరులకు సహాయం చేయాలని ఆకాంక్షించారు. మీ నియోజకవర్గమల్లు భట్టి విక్రమార్క

### గోవిందా పురం ఏ గ్రామం లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



బోనకల్, డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి: మండల ప రిధి లో ని గోవిందాపురం ఏ గ్రామం లో దేవుని రాజ్య ప్రార్థన మందిరంలో క్రిస్టమస్ వేడుకల సందర్భంగా పాస్టర్ , గ్రామ సర్పంచ్ బాగం శ్రీను వాసరావును అహ్వానించి ప్రార్థన మందిరంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రార్థన మందిరంలో పాస్టర్ గ్రామ సర్పంచ్ బాగం శ్రీను వాసరావు తో క్రిస్టమస్ కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాగం శ్రీను వాసరావు మాట్లాడుతూ గ్రామం లో క్రిస్టమస్ వేడుకలు లకు గ్రామ సర్పంచ్ నీ ప్రత్యేకం గా అహ్వానించి నందుకు పాస్టర్ కు మరియు సంఘ పేద్దలకు దన్వావాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## చర్చి లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




మధిర డిసెంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి :యేసుక్రీస్తు బోధనలు ఆచరణీయం అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుపేర్కొన్నారుశుక్రవారం నాడు అర్ధరాత్రి మధిర చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని కేక్ కట్ చేసి ప్రార్థనలు నిర్వహించారు. మండలం పరిధిలో ఉద్యోగ చర్చల్లో ప్రార్థనల్లో పాల్గొన్న లింగాల కమల్ రాజు వారి బృందంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధించిన సందేశాన్ని అందరూ పాటించాలని..ప్రతి మతం తోటి వారిని ప్రేమించాలని చెబుతోందన్నారు..ఈ సందర్భంగా ఆయన అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో విచారణ గురువులు , మరియ దళ సభ్యులు, యూత్ కమిటీ , సంఘ కమిటీ , చర్చి సభ్యులు మరియు టిఆర్ఎ నాయకులు రావూరు శ్రీను కనుమూరు వెంకటేశ్వర్లు వేణు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు నవీన్ రెడ్డి రంగా ప్రసాద్ రవి వార్డు కౌన్సిలర్ ప్రజ్ఞా ప్రతినిధులు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



మధిర డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి మధిర బంజారా కాలనీలో వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లాది వాసు పేదవారి ఆకలి తీర్చే అన్నదాన కార్యక్రమం చాలా గొప్పది అని ఇలాంటి కార్యక్రమంలో అందరూ పాలు పంచుకోవాలని కోరుతూ అన్నం పరబ్రహ్మస్వరూపం అని అన్నదానం చేయడం వల్ల వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు అవుతారని తెలిపారు కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు గుండాల ముత్తయ్య కటకం నరసింహారావు ఆవుల శ్రీనివాసరావు కృష్ణ సూరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కె.సి.ఆర్, కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం



వెల్గటూర్, డిసెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం లోని పాశిగామ ఆర్ అండ్ బి స్టేజ్ నుండి కోటిలింగాల వయ రోడ్డు వరకు ఒక కోటి యాభై లక్షల రూపాయల రోడ్డు మంజూరీ చేసిన ముఖ్యమంత్రి కె.సి.ఆర్ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు తెరాస గ్రామ శాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో పాలాభిషేకం శుక్రవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోప్పు తిరుపతి ఎం.పి.టి.సి పోడేటి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, మండల యూత్ ఉపాధ్యక్షులు ఉపారపు సతీష్, ఉప సర్పంచ్ కొత్తూరి భూమయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి బరపటి తిరుపతి, గ్రామ ఉపాధ్యక్షుడు ఉపారపు నాగరాజు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు రైతులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ నాడు రామారావు

## డ్యూటీ ఇలా.. ఖిలాడి స్టైలింగ్ అలా..!




'క్రాక్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత మాస్ మహారాజా రవితేజ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నారు. ఇప్పటికే 'ఖిలాడి' 'రామారావు ఆన్ డ్యూటీ' షూటింగ్ లను చివరి దశకు తీసుకొచ్చిన రవితేజ.. 'రావణాసుర' 'ధమాకా' 'టైగర్ నాగేశ్వరరావు' వంటి సినిమాల్లో నటిస్తున్నారు. నేడు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని వీటిలో రెండు సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ ఇచ్చారు. రవితేజ హీరోగా కొత్త దర్శకుడు శరత్ మండవ తెరకెక్కిస్తున్న స్పెషల్ యాక్షన్ థ్రిల్లర్ "రామారావు ఆన్ డ్యూటీ". క్రిస్మస్ శుభాకాంక్షలతో తాజాగా విడుదల చేసిన ఓ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఇందులో ఓ పెద్దావిడ కృతజ్ఞతా భావంతో చేతులెత్తి దండం పెడుతుండగా.. రవితేజ చిరునవ్వుతో ఆమె చేతులను పట్టుకుని కనిపిస్తున్నాడు. ప్రభుత్వ అధికారి అయిన రామారావు తన డ్యూటీలో భాగంగా ఆవిడకు సాయం చేసినట్లు ఈ పోస్టర్ ద్వారా అర్థం అవుతోంది. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో 'రామారావు ఆన్ డ్యూటీ' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇందులో రవితేజ సరసన రజిషా విజయన్ – దివ్యాన్ష కౌశిక్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. వేణు తొట్టెంపూడి కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ – %≈% టీమ్ వర్క్స్ బ్యానర్స్ పై సుధాకర్ చెరుకూరి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సమ్మర్ సీజన్ లో మార్చి 25న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. అలానే 'రాక్షసుడు' ఫేమ్ రమేష్ వర్మ దర్శకత్వంలో రవితేజ హీరోగా నటిస్తున్న "ఖిలాడి" చిత్రాన్ని 2022 ఫిబ్రవరి 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ చేస్తున్న మేకర్స్.. తాజాగా దేవిశ్రీప్రసాద్ స్వరపరిచిన థర్డ్ సింగిల్ కు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. 'అట్టా సూడకే' అనే పెప్పి నంబర్ ను డిసెంబర్ 31న రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓ స్టైలిష్ పోస్టర్ ని వదిలారు. ఇందులో రవితేజ గ్లాసెస్ పెట్టుకొని బ్లాక్ హుడీ – బ్లాక్ ప్యాంటులో స్టైలిష్ గా కనిపిస్తున్నారు. హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న 'ఖిలాడి' చిత్రంలో రవితేజ డ్యూయల్ రోల్ ప్లే చేస్తున్నారు. మీనాక్షి చౌధరి – డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తుండగా.. యాక్షన్ హీరో అర్జున్ – అనసూయ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పెన్ స్టూడియోస్ జయంతీలాల్ గడ సమర్పణలో హవీష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సత్యనారాయణ కోనేరు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2022 ప్రారంభంలో కొన్ని రోజుల గ్యాప్ లో రెండు సినిమాలతో వస్తున్న మాస్ రాజా.. ఎలాంటి సక్సెస్ అందుకుంటారో చూడాలి.

## అలా అయితే "ఆచార్య" ముందుకు ఛాన్స్ ఉందా..?

టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ సినిమా "ఆచార్య". బ్లాక్ బస్టర్ దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన ఈ మెగా మల్టీ స్టారర్ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎప్పుడు నుంచో ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ మోస్ట్ అవైటెడ్ సినిమాని మేకర్స్ ఆల్రెడీ వచ్చే ఏడాది ఫిబ్రవరి 4కి ఫిక్స్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అలాగే రీసెంట్ గానే డేట్ ని కూడా చేంజ్ చెయ్యడం లేదని కన్ఫర్మ్ చేసారు. మరి ఇదిలా ఉండగా ఓ టాక్ అయితే ఇప్పుడు వినిపిస్తుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు రీత్యా భారీ సినిమా అయినటువంటి "రౌద్రం రణం రుధిరం" కనుక వాయిదా పడితే ఒకవేళ వాయిదా పడితే కనుక సంక్రాంతి బరిలో ఆచార్య నిలుస్తుందని అంటున్నారు. అయితే దీనికి ఛాన్స్ తక్కువే ఉందని చెప్పాలి. ఎందుకంటే ఒకవేళ అలా జరిగితే చాలానే పనులు కంగారు కంగారు చెయ్యాల్సి ఉంటుంది. ఇంకా బ్యాలన్స్ ఉన్న సాంగ్స్, ట్రైలర్, ప్రీ రిలీజ్ ఇలా చాలానే ఉన్నాయి. అవన్నీ అవ్వాలి అపుడు సంక్రాంతి రేస్ లో నిలవాలి సో అందుకు అవకాశం ఇప్పుడున్న వ్యవధిలో తక్కువే అని చెప్పాలి. మరి వేచి చూడాలి ఏం జరుగుతుంది అనేది.

# వారసురాలితో మంచు లక్ష్మి క్రిస్మస్ వేడుక



టాలీవుడ్ బాలీవుడ్ సహా అన్ని పరిశ్రమల్లో సెలబ్రిటీలంతా క్రిస్మస్ వేడుకలతో జోష్ నింపుతున్నారు. అర్ధరాత్రి నుంచే సెలబ్రిటీలంతా హ్యాపీ క్రిస్మస్ అంటూ సన్నిహితులు బంధుమిత్రులకు విషెస్ తెలియజేస్తున్నారు. క్రిస్మస్ ని పురస్కరించుకుని కొంత మంది సెలబ్రిటీలు తెలివిగా సినిమాల్ని ప్రమోట్ చేసుకోవడం జరుగుతుంది. కుల..మతాలకు అతీతంగా ప్రతీ ఏడాది సెలబ్రిటీలంతా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటున్నారు. తాజాగా మంచు లక్ష్మి కూడా తన కుమార్తె నివీతో కలిసి క్రిస్మస్ ని సెలబ్రేట్ చేసుకున్నారు. దానికి సంబంధించిన ఓ వీడియోని ఇన్ స్టాలో షేర్ చేసారు. మామ్–డాటర్ ఇద్దరు ఒకే కలర్ (ఎరుపు) దుస్తుల్ని ధరించి మెర్రీ క్రిస్మస్ అంటూ విషెస్ ని తెలియజేసారు. దానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇందులో మామ్ లక్ష్మి కూడా చిన్న పాపాయిలా మారిపోయారు. తల్లీ–కూతుళ్లని ఇలా చూసి నెటిజనులు మురిసిపోతున్నారు. ఇద్దరిని ఉద్దేశించి క్రిస్మస్ శుభాకాంక్షలు చెబుతూ కామెంట్లు పెడుతున్నారు. టాలీవుడ్ నుంచి పలువురు సెలబ్రిటీలు కూడా కామెంట్ చేసారు. సూపర్ స్టార్ మహేష్ సోదరి మంజుల ఘట్టమనేని లవ్ లీ అంటూ కామెంట్ చేసారు. ఇంకా ఈషారెబ్బా.. రానా తదితరులు విషెస్ తెలిపారు. మహేష్–నమ్రత..పవన్ కళ్యాణ్–అన్నా లెజినోవా తదితరులు ఒకరికి ఒకరు గిఫ్ట్ లు పంపించుకుని విషెస్ చెప్పుకున్నారు. ఇక మంచు లక్ష్మి సినిమాల విషయానికి వస్తే.. వృత్తి పరంగా స్పీడ్ తగ్గించారు. చివరిగా పిట్ట కథలు లో నటించారు. ఇది నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అయింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ లు ఏవీ కమిట్ కాలేదు. నిర్మాతగా..టీవీ ప్రోగ్రామ్స్ ల్లో కూడా అంత యాక్టివ్ గా కనిపించలేదు. చివరిగా ఆహా భోజనంబు ప్రోగ్రామ్ కి హోస్ట్ గా చేసారు. అటుపై కొత్త కాన్సెప్ట్ తో ముందుకొచ్చింది లేదు.

# కొత్త సినిమాను లైన్లో పెట్టేసిన కొత్త పెళ్లి కూతురు!



వెన్నెల్లో చందమామను .. వెండితెరపై కత్రినా కైఫ్ ను ఎంతసేపైనా అలా చూస్తుండిపోవచ్చు. తెరపై ఆమెను చూస్తే పాలరాతి శిల్పానికి పాలతో ప్రాణాలు పోసినట్టుగా కనిపిస్తుంది. అజంతా శిల్ప సౌందర్యాలను చూడలేని వాళ్లు ఆమె సినిమాలకి వెళ్లవచ్చునని అనిపిస్తుంది. బాలీవుడ్ తెరపై భారీగా సందడి చేసే ఆమెను అభిమానించనివారు .. ఆరాధించనివారు ఉండరేమో. అలాంటి ఈ సౌందర్యరాశి ఇటీవలే విక్కీ కౌశల్ ను వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. పెళ్లి సంబరాల్లో నుంచి ఆమె బయటపడి సెట్స్ పైకి రావడానికి చాలా సమయం పట్టొచ్చని అంతా అనుకున్నారు. కానీ ఆమె త్వరలో తన సినిమా సెట్స్ పైకి వెళుతున్నట్టుగా ఒక అప్ డేట్ వదిలేసింది. ఈ విషయంలో కత్రినాకు .. నయనతారకి చాలా దగ్గర పోలిక కనిపిస్తుంది. ఇతర వ్యవహారాల సంగతి ఎలా ఉన్నప్పటికీ తమ కెరియర్ ను మాత్రం నిర్లక్ష్యం చేయరు. తమ సినిమాల మధ్య గ్యాప్ రానీయరు. ఎలాంటి విసుగు లేకుండా ఒక సినిమా తరువాత ఒక సినిమాను చేస్తూ వెళుతూనే ఉంటారు. అది కూడా ఎంతో అంకితభావంతో. అందువల్లనే పెళ్లి వేడుకలు ముగిసిన చాలా తక్కువ సమయంలోనే కత్రినా మళ్లీ తన సినిమాలపై ఫోకస్ చేస్తోంది. దర్శకుడు శ్రీరామ్ రాఘవన్ తో కలిసి పని చేయాలని ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నాను. ఆయనతో కలిసి 'మెర్రీ క్రిస్మస్' చేసే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది. థ్రిల్లర్ సినిమాలు చేయడంలో ఆయనకంటూ ఒక ప్రత్యేకత ఉంది. అలాంటి ఆయనతో కలిసి వర్క్ చేసే రావడాన్ని ఒక గౌరవంగా భావిస్తున్నాను. రమేశ్ తరాని నిర్మిస్తున్న ఈ సినిమాలో విజయ్ సేతుపతితో కలిసి నటించే సమయం కోసం చాలా ఆత్రుతగా ఉన్నాను" అంటూ ఈ సినిమా టీమ్ తో దిగిన ఫొటోను ఇన్ స్టాలో షేర్ చేసింది. వచ్చే ఏడాదిలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అయితే ఈ సినిమా నిడివి కేవలం 90 నిమిషాలు మాత్రమే అనే ఒక టాక్ వినిపిస్తోంది. శ్రీరామ్ రాఘవన్ దర్శకత్వంలో వచ్చిన సినిమాల జాబితాలో 'ఏక్ హసీనా థీ' .. 'ఏజెంట్ వినోద్' .. 'బద్లాపూర్' .. 'అంధాదున్' మొదలైనవి కనిపిస్తాయి. సస్పెన్స్ తో కథలను నడిపించడంలో ఆయన సిద్ధహస్తుడు. ఆయన టేకింగ్ ను ఎంతో మంది ఇష్టపడుతూ ఉంటారు. ఆయన సినిమాల్లో చేసే అవకాశం కోసం ఎదురుచూస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ఆయన బాలీవుడ్ కి .. కోలీవుడ్ కి ముడిపెడుతూ ఈ కాంబినేషన్ ను సెట్ చేశాడు. ఈ కాంబినేషన్ చూస్తుంటే ఇందులో కథనే ప్రధానమైనదనే విషయం అర్థమవుతోంది. 'మెర్రీ క్రిస్మస్' ఎలాంటి విశేషాలకు వేదికగా నిలుస్తుందో చూడాలి మరి.

# సుకుమార్ తో ఆ డేంజర్ ఉందండోయ్!



అల్లు అర్జున్ – సుకుమార్ కాంబినేషన్లో 'పుష్ప' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 17వ తేదీ నుంచి తన దూకుడును మొదలు పెట్టేసింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఫస్టు వీక్ లోనే 229 కోట్ల రూపాయల గ్రాస్ ను రాబట్టింది. తొలి ఆటతోనే ఈ సినిమా మిక్స్ టాక్ తెచ్చుకోవడంతో. సుకుమార్ టీమ్ అలర్ట్ అయింది. వెంటనే సక్సెస్ పార్టీ పేరుతో ఏరియాల వారీగా సినిమాకి హైప్ తీసుకుని వచ్చారు. తాజాగా ఇంటర్వ్యూలో ఈ సినిమా టీమ్ పాల్గొంది. అల్లు అర్జున్ మాట్లాడుతూ .. "నేను ఈ సినిమాలో చిత్తూరు యాసలో మాట్లాడవలసి ఉంటుందని సుకుమార్ చెప్పాడు. ఏదైనా ఒక డైలాగ్ ఇస్తే దానిని ఆ యాసలో చెప్పేయవచ్చు అనుకున్నాను. కానీ షూటింగు స్టార్ట్ చేయడానికి ముందే నాకు ఏమని అనిపించిందంటే సుకుమార్ కచ్చితంగా లాస్ట్ మినిట్ లో డైలాగులు మార్చేస్తాడు. ఆయనతో కలిసి నేను పని చేసి కూడా పదేళ్లవుతోంది కాబట్టి .. ఈ మధ్యనే చరణ్ 'రంగస్థలం' చేసి ఉన్నాడు కనుక తనని అడిగాను. అవును స్పాట్ లో అప్పటికప్పుడు ఆయన డైలాగ్స్ మార్చేస్తాడు అని చరణ్ చెప్పాడు. ఇక సమంతని అడిగితే ఆమె కూడా అదే మాట చెప్పింది. సుకుమార్ తో ఈ డేంజర్ ఉండనే విషయం నాకు అర్థమైపోయింది. ఇచ్చిన డైలాగ్ చెప్పేద్దామని అనుకుంటే చాలా కష్టం .. మనకి ఆ లాంగ్వేజ్ వచ్చి ఉండాలనే విషయం నాకు తెలిసిపోయింది. సుకుమార్ డైలాగ్ పేపర్ ఇచ్చేసి చెప్పమని అంటాడు .. అప్పుడు ఆ స్లాంగ్ లో నేను చెప్పగలిగి ఉండాలి. అందువలన నేను ముందుగానే ప్రిపేర్ కావడం మొదలుపెట్టాను. చిత్తూరు యాసలో నేను పెర్ఫెక్ట్ కావడానికి లాక్ డౌన్ సమయం కూడా నాకు బాగా కలిసొచ్చింది. ఆ మూడు నాలుగు నెలల సమయంలో నేను ఆ యాసపై సాధన చేస్తూనే ఉన్నాను. ఇక సుకుమార్ కూడా ఈ యాసపై మామూలు కసరత్తు చేయలేదు. ఆయనకి ఇలా ఒక ఎర్రచందనం బ్యాక్ డ్రాప్ లో 'పుష్ప' అనే సినిమా చేయాలనే ఆలోచన రావడమే విశేషం. ఆయన కథ చెబుతున్నప్పుడే నేను ఈ సినిమాను చూసేశాను. 'పుష్ప' క్యారెక్టర్ పవర్ తగ్గకుండా .. ఒక అమ్మాయి విషయంలో ఆయన ఇన్నోసెన్స్ దెబ్బతినకుండా సుకుమార్ ఆ పాత్రలను డిజైన్ చేసిన తీరు సూపర్బ్" అంటూ చెప్పుకొచ్చాడు.

# మెగా గని బాక్సింగ్ రింగ్ లో దిగేది ఎప్పుడంటే..?




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా కొత్త దర్శకుడు కిరణ్ కొర్రపాటి తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా "గని". బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఈ చిత్రాన్ని అల్లు వెంకటేష్ – సిద్దు ముద్ద సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కరోనా నేపథ్యంలో ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమాని.. డిసెంబర్ 24న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే సినిమాల మధ్య క్లాష్ ఇండస్ట్రీకి మంచిది కాదని భావించి.. మేకర్స్ మరోసారి పోస్ట్ పోన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు క్రిస్మస్ పండుగ సందర్భంగా "గని" సినిమాకు సంబంధించిన కొత్త రిలీజ్ డేట్ ని నిర్మాతలు ప్రకటించారు. 2022 మార్చి 18న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ మేరకు ఓ పోస్టర్ ని చిత్ర బృందం వదిలింది. బాక్సింగ్ రింగ్ లో ప్రత్యర్థిని తన పంచ్ లతో పడగొట్టడానికి బాక్సర్ వరుణ్ తేజ్ సిద్ధంగా ఉన్నట్లు ఈ పోస్టర్ లో కనిపిస్తోంది. మెగా పహీరో మూవీ అప్డేట్ తో మెగా ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. 'గని' చిత్రంలో వరుణ్ తేజ్ సరసన బాలీవుడ్ బ్యూటీ సైఈ మంజ్రేకర్ హీరోయిన్ గా నటించింది. ఉపేంద్ర – సునీల్ శెట్టి – జగపతిబాబు – నదియా – నరేష్ – తనికెళ్ళ భరణి – నవీన్ చంద్ర కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన క్యారెక్టర్ పోస్టర్స్ – ఫస్ట్ సింగిల్ – టీజర్ విశేష స్పందన తెచ్చుకున్నాయి. ఎస్ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. అబ్బూరి రవి డైలాగ్స్ రాశారు. జార్జ్ సి. విలియమ్స్ సినిమాటోగ్రఫీ అందించగా.. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. 'గని' చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో రెనసాన్స్ పిక్చర్స్ మరియు అల్లు బాబీ కంపెనీ సంస్థలు నిర్మిస్తున్నాయి. 'ఎఫ్ 2' 'గద్దలకొండ గణేష్' సినిమాల తర్వాత వరుణ్ తేజ్ నుంచి వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989